వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 18 అక్టోబర్ 2022

## సంక్షేమ పథకాల అమలు జగన్‌కే సాధ్యం : ఎమ్మెల్యే



దువ్వూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త:

రాష్ట్రంలో వివిధ రకాల సంక్షేమ పథకాలను అమలు చేయడంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గొల్లపల్లె, ఎల్లాలకొట్టాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అందుతున్నాయా లేదా వారికి పొందిన లబ్ధి గురించి వివరించారు. ఎవరైనా అర్హత ఉండి పథకాలు అందకుంటే గ్రామ సచివాలయాలలో దరకాస్తు చేసుకోవాలన్నారు. ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తూ కాలం గుడుపుతు న్నారని సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేకున్నారన్నారు. ప్రభుత్వం అన్ని విధాలా పేదలను ఆదుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. చిన్నసింగనపల్లె గ్రామ పంచాయతీకి ఈ 3 సంవత్సరాల కాలంలో ప్రతి ఇంటికి అందిన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాలా జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, తహసీల్దారు రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, ఏవో అమర్‌నాథ్‌రెడ్డి, వైకాపా నాయకులు శంకర్‌రెడ్డి, పెద్ద కొండారెడ్డి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలను గడువులోపు పరిష్కరించాలి

–జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా

రాయచోటి.అక్టోబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహి స్తోందని స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా గడువులోపల పరిష్కరించా లని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారలను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్‌వో సత్యనారాయణ, డ్వామా పిడి మద్దిలేటి, ల్యాండ్ అండ్ సర్వేఏడి జయరాజ్, ప్రజల నుంచి అర్జీలు స్వీక రించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్పందన అర్జీలను పరిష్కార నివేదికతో పాటు ఫోటో కూడా అప్లోడ్ చేసి పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం స్పందన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో జీవో నెంబర్ 69 జారీ చేయడం జరిగిందన్నారు. ప్రతి అధికారి ఈ జీవోను స్పష్టంగా చదివి జీవోలో ఉన్న మార్గదర్శకాలను అనుసరించి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు వినతి పత్రాలు సమరి ్పంచారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# అన్నదాత ఆనందంగా ఉంటూనే రాష్ట్రం సుభిక్షం

### జిల్లాలో 2,02,315 మంది రైతులకు రూ.84.01 కోట్లు రైతు భరోసా సాయం జమ

### కలెక్టర్ విజయరామరాజు





కడప.అక్టోబర్ 17 ప్రభాతవార్త

అన్నదాత ఆనందంగా ఉంటేనే రాష్ట్రమంతా సుభిక్షంగా ఉంటుందని నమ్మిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతు పక్షపాతి.. అని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, ఎమ్మెల్యేలు ఎస్.రఘు రామిరెడ్డి, డా. సుధలు సంయుక్తంగా పేర్కొన్నారు. సోమవారం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ బహిరంగ సభ నుండి "వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ యోజ న" 4వ ఏడాది రెండవ విడత ఆర్థిక సాయం మొత్తా న్ని కంప్యూటర్ బటన్ నొక్కి.. రైతుల ఖాతాలకు నేరు గా బదిలీ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జ గన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండి.. మైదుకూరు నియోజకవర్గ కేంద్రంలోని.. కె.ఎస్.సి. కన్వెన్షన్ హాలు నుండి కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు మైదుకూరు, బద్వేలు ఎమ్మెల్యేలు ఎస్.రఘురామిరెడ్డి, డా. సుధ, జేసీ సాయికాంత్ వర్మ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు.. ఎమ్మెల్యేలు ఎస్.రఘురామిరెడ్డి, డా.సుధా, జేసీ సాయికాంత్ వర్మలతో కలిసి జిల్లాలో "రైతు భరోసా- పిఎం కిసాన్ యోజన" పథకం క్రింద వరుసగా 4వ ఏడాది రెండవ విడతగా.. 2,02,315 మంది రైతులకు మంజూరైన రూ.84,01,00,000 లు మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో అందజేశారు. అనం తరం మైదుకూరు ఎమ్మెల్యే ఎస్. రఘురామి రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం దండగ అన్న గత ప్రభుత్వ తీరును మార్చేసి... వ్యవసాయాన్ని పండుగలా మార్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి దేశానికే ఆదర్శంగా నిలి చారన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది నుంచే "రైతు భరోసా" సా యం పథకాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చారంటే.. ముఖ్యమంత్రికి రైతులపై ఉన్న అభిమానం, శ్రద్ధ ఎం తటిదో అర్థమవుతోందన్నారు. ప్రతి ఏడాది రూ.13,5 00ల చొప్పున ఐదేళ్లలో రూ.67,500లను అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి అందిస్తోందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌కు గాను భూ యజమానులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కౌలు రైతులకు, దేవాదా య, అటవీ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు కూడా రైతు భరోసా ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందించడం అద్భుతం అన్నారు. రైతు బలంగా ఉం డాలి. రైతు అన్ని విధాలా లాభపడాలనే సదుద్దేశంతో.. రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోంది. జలయజ్ఞంలో భాగంగా జిల్లాలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నీటిమట్టంతో ఉన్నాయన్నారు. అన్నం పెట్టె అన్నదాత.. ఇచ్చేవాడుగానే వుండాలి తప్ప.. అర్థించే వాడుగా వుం డకూడదనేదే.. రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. రైతులకు అన్ని విధాలా అండగా నిలిచి, వారి అవసరా లను ఎప్పటికప్పుడు తీర్చేందుకు.. ప్రతి సచివాలయ పరిధిలో రైతు భరోసా కేంద్రాలు.. సేవలందిస్తున్నాయ న్నారు. బద్వేలు ఎమ్మెల్యే డా.దాసరి సుధా మాట్లాడు తూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా కేం ద్రాలు గ్రామసీమల్లో రైతుల పాలిట దేవాలయాలుగా వెలుగొందుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన రాష్ట్ర ప్రభుత్వం.. రానున్న రబీ సీజన్ ఆరంబా నికి ముందు.. రైతులకు సాగుబడి ఖర్చుల కోసం.. ఆర్థిక సాయం అందివ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. వరుసగా 4వ ఏడాది రెండవ విడత సాయం తో ఖరీఫ్ సీజన్ కు లబ్దిదారుల సంఖ్య కూడా పెరగ డం, సాగుబడి కూడా అనూహ్యంగా పెరగడం, దిగు బడులు కూడా చేతికి అందే దశకు చేరుకోవడం జరి గిందన్నారు. ఖరీఫ్ దిగుబడులను కొనుగోలులో రైతు లకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా.. ప్రభు త్వమే మంచి గిట్టుబాటు ధరతో ఆర్బికేల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు వ్యవసాయ శాఖ సమాయత్తం చేస్తోందన్నారు. అర్హత ఉండీ "వైఎస్ఆర్ రైతు భరోసా" పథకం లబ్ది ఇంకను పొందని వారుం టే.. సంబందిత వార్డు లేదా గ్రామ వాలంటీర్లను, సచి వాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ ను, మండల వ్య వసాయ అధికారిని గానీ సంప్రదించాలన్నారు. ఆర్బి కెల్లో నిరంతరం రైతులకు సలహాలు సూచనలు అందే లా కాల్ సెంటర్లు పనిచేస్తున్నాయన్నారు. జిల్లా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పి.శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని భావించి వైఎస్ జగన్‌మో హన్ రెడ్డి ప్రభుత్వం 4వ ఏడాది రెండవ విడత "వైఎ స్సార్ రైతు భరోసా" సాయాన్ని అందించడం ద్వారా.. వ్యవ సాయంపై రైతుల్లో మరింత మక్కువ పెరిగింద న్నారు. గ్రామ సీమలో రైతులు సాగుబడిని పండుగ వాతావరణంలో చేపడుతున్నారన్నారు. రైతులకు అం దించే అన్ని రకాల పథకాలను, రాయితీలను సద్విని యోగించుకుని.. జిల్లా రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. కార్యక్రమానికి ముందుగా.. కె.ఎస్.సి. కన్వె న్షన్ ప్రాంగణంలో.. వ్యవసాయ శాఖ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖ వారు ఏర్పాటు చేసిన స్టాళ్లు, అందులో ప్రదర్శించిన వ్యవసాయ పనిముట్లు, పరికరాలు, అధునాతన స్ప్రెయింగ్ డ్రోన్స్ వంటి యాంత్రీకరణ ఉత్పత్తులను గౌరవ ముఖ్య అతిధులైన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, బద్వేలు ఆర్డీవో వెంకట రమణ, మాజీ డీసీసీబీ చైర్మన్ ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వర రావు, ఏపిఎంఐపి పీడి రవీంద్రా రెడ్డి, ఉద్యానశాఖ డిడి మైఖేల్ రాజీవ్, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. శారద, డ్వామా పీడి యదుభూషన్ రెడ్డి, స్థానిక జెడ్పిటిసీలు, ఎంపిటిసిలు, వ్యవసాయశాఖ, అనుబంధ శాఖల అధికారులు, లబ్దిదారులయిన రైతులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఆధునిక వ్యవసాయంతో రైతులు అభివృద్ధి చెందాలి

### రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది : కలెక్టర్ గిరీష పి.ఎస్.

### రైతుల సంక్షేమానికిఇ 90వేల కోట్లు ఖర్చు : ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి







రాయచోటి.అక్టోబర్ 17 ప్రభాతవార్త

వైఎస్సార్ రైతు భరోసా పిఎం కిసాన్ రైతులకు కొండంత అండగా నిలుస్తుందని వైఎస్సార్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని మార్కెట్ యార్డులో రాయచోటి అన్నమయ్య జిల్లాకు సంబందించిన వైఎస్సార్ రైతు భరోసా పిఎం కిసాన్ నాలుగల ఏడాది రెండో విడత సొమ్ములు విడుదల సమావేశం కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాధరెడ్డి, కలెక్టర్ గిరీష, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా లతో కలిసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన, ప్రార్ధనలతో సమావేశ కార్యక్రమం ప్రారంభించారున. అంతకు మునుపు వ్యవసాయ, అనుబంధ శాఖల స్టా ల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రైతులు ఖరీఫ్‌కు పంట పెట్టు కోవాలంటే వడ్డీ వ్యాపారస్తులు చుట్టూ తిరగాల్సిన పరి స్థితులు ఉండేవన్నారు. ఆ పరిస్థితులు ఉండకూడ దన్న ఉద్దేశ్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నారన్నారు. ఎన్నికల మానిఫెస్టో లో రూ. 12500 పెట్టుబడి సాయం చేస్తామని చెప్ప డం జరిగిందని, రైతులు మీద ప్రేమతో చెప్పినదాని కన్నా మిన్నగా ఏడాదికి మరో వెయ్యిపెంచి ఐదేళ్ల పా టు రైతు భరోసా ద్వారా 50 లక్షల మది రైతులకు జగన్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఇప్పటి వరకు 25 వేల కోట్లకు పైగా రైతు భరోసా ద్వారా రైతులుకు అందించారన్నారు.

**–ఉచిత విద్యుత్ రూపకర్త వైఎస్సార్**

ఆ రోజు దేశంలోనే మొట్టమొదటిగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ఉచిత విద్యుత్ ఇవ్వడంతోనే ఈ రోజుటి వరకు రైతులకు ఉచిత విద్యుత్ అందు తోందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. అప్పుడు వైఎస్సార్ ఉచిత విద్యుత్ ప్రకటించినప్పుడు కొందరు విమర్శలు చేశారన్నారు. జగన్ ప్రభుత్వం ఉచిత విద్యుత్‌కు ఏడా దికి పదివేల కోట్లు ఖర్చు పెడుతోందన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం 1400 కోట్ల విద్యుత్ బకాయి లను పెట్టి వెళ్లిందని వారి పాలనలో మూడున్నర సంవత్సరాల మాత్రమే విద్యుత్ బకాయిలు చెల్లించా రని మిగిలిన ఒకటన్నర సంవత్సరం విద్యుత్ బిల్లు లను చెల్లించకపోవడంతో ఆ బకాయిలను జగన్ ప్రభు త్వం చెల్లించిందన్నారు. పగటి పూట నాణ్యమయిన విద్యుత్‌ను ఈ ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు. ఖరీఫ్‌లో పంట నష్టం జరిగితే రబీ పంట పూర్తయేలోగా పరిహారాన్ని అందిస్తూ రైతుకు తోడుగా ఈ ప్రభుత్వం నిలుస్తోందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాయచోటి నియోజకవర్గానికి 42 కోట్ల పంటల భీమా పరిహారంగా అందించిందన్నారు. ప్రతి పంటకూ క్రాప్ బుకింగ్ రైతులు చేసుకోవాలన్నారు. పెట్టుబడి సాయం అందిస్తూ ఇన్సూరెన్స్, ఇన్‌పుట్, సబ్సీడిలు అందిస్తూ రైతులకు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు, మందులు అందిస్తున్నారన్నారు. మూడేళ్లలో వివిధ పథకాల ద్వారా రైతులకు రూ 90 వేల కోట్లను ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టిందన్నారు.

**–నేనూ రైతు బిడ్డనే.....**

నేను రైతు బిడ్డనే, రైతులు కష్టాలు తెలుసునని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రోజు రోజుకూ పంటల సాగు విస్ ్తర్ణం తగ్గుతోందన్నారు. చెరువలలో నిండుగా నీళ్లు ఉన్నా పంటల సాగు తగ్గుతోందన్నారు. దేశంలో ప్రజలు జీవన శైలిలో మార్పులు వచ్చాయన్నారు. పేదరికం నుంచి కొద్దిగా మార్పు చెందుతున్నారన్నారు. నియోజకవర్గానికి కృష్ణా జలాలు వచ్చే పనులు జరుగుతున్నాయన్నారు. మామిడి సీజన్‌లో రైతులకు దళారీల బెడద అధికమవుతోందన్నారు. దళారీల వల్ల ఏ రైతు నష్టపోకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అర్హత ఉన్న వారికి డ్రిప్ పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. రాజంపేట, కోడూరు ప్రాంతాలలో మాదిరిగా అరటి సాగుపై ఈ ప్రాంత రైతన్నలు దృష్టి సారించేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులుపై రైతులను ఎప్పటికప్పుడు చైతన్య వంతులని చేయాలని ఆయన కోరారు.

**– మెగాచెక్ అందజేత...**

జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ రైతు భరోసా 88.86 కోట్ల విలువ చేసే మెగా చెక్‌ను శ్రీకాంత్ రెడ్డి, ఆకేపాటి అమరనాధరెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషలు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి జిల్లా అధ్యక్షుడు సుకుమార్‌రెడ్డి, జిల్లా సభ్యులు దిన్నెపాడు రవిరాజు, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, ఎంపిపి జిల్లా సుదర్శన్‌రెడ్డి, జెడ్‌పిటిసి లు వెంకటేశ్వర్‌రెడ్డి, మానస వెంకటరమణ, మాజీ వైస్ ఎంపిపి గంగిరెడ్డి, కౌన్సిలర్లు సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, జాకీర్, సుగవాసి శ్యామ్, జానం రవీంద్రయాదవ్, రియాజ్, వైఎస్సార్‌సిపి నాయకులు తిరుపాల్‌నాయుడు, రఘునాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్‌కుమార్ అక్రమ అరెస్టును ఖండిస్తూ నేడు నారాలోకేష్ కడప జిల్లా పర్యటన

### పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి వెల్లడి



ప్రొద్దుటూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఇతర టీడీపీ నేతల అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తు మంగళవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వస్తున్నట్లు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. సోమవారం టిడిపి ఇంచార్జి ప్రవీణ్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నియంత రాజ్యంలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం వైసిపి ప్రభుత్వ నికి పరిపాటుగా మారిందన్నారు. ప్రవీణ్ ప్రమేయం లేకున్నా ప్రవీణ్ ఇంటిపై వైసిపి రౌడీమూకలు దాడి చేశాయన్నారు. సమాచారం ఉండి కూడా పోలీసులు అడ్డుకోలేదంటే, రాష్ట్రం లో రక్షణ వ్యవస్థ ఎంత దిగజారిపోయిందో తెలుస్తోందని ఆయన విమర్శించారు. రౌడీల దాడి నుంచి రక్షించాల్సిన పోలీసులు, దాడి జరిగాక వచ్చిన బాధితుడి పైనే అక్రమకేసు పెట్టారంటే ఏమనుకోవాలి? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మం గళవారం ఉదయం 10 గం కడప సెంట్రల్ జైల్లో మిలాఖత్‌కు పర్మిషన్ తీసుకు న్నామని, మిలాఖత్ అయిన వెంటనే టిడిపి కార్యకర్త మేరువ మూర్తి ఇంటికి వెళ్లి, తర్వాత ప్రవీణ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులతో నేనున్నానంటూ, భరోసా ,ఇస్తూ పరామర్శిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముక్తియార్, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, జిల్లా తెలుగు యువత కార్యదర్శి నల్లబో తుల నాగరాజు, సీనియర్ నాయకుడు బండి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కూలనున్న తహసీల్దారు కార్యాలయం

రికార్డు గదిలో కూలిన పైకప్పు ...బెంబేలెత్తిన అధికారులు

వార్త IIIవ పేజీలో

## పక్కా మోసం... కుట్ర... ఫోర్జరి

### రాజంపేటలో 60 లక్షలు విలువ చేసే స్థలం రిజిస్ట్రేషన్‌పై కేసు నమోదు

రాజంపేట అర్బన్, అక్టోబరు 17 ప్రభాతవార్త

లేని భూమిని సృష్టించారు. లేని మనుషులను రికార్డులకెక్కించారు. కుట్ర పన్నారు. మోసం చేశారు. విలువైన సుమారు కోటి రూపాయల విలువైన భూ మిని 60 లక్షలకే అమ్మారు. తీరా కొన్నవ్యక్తి భూమివద్దకు వెళితే అసలు గుట్టు బయటపడింది. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే రాజంపేట పట్టణం నూనెవారిపల్లెకు చెందిన చేపూరి శ్రీనివాసులునాయుడుకు రాజంపేట పట్టణం మన్నూరులో 327/5 సర్వేనంబరులో 15 సెంట్ల విలువైన ఓ స్థలాన్ని అనిల్‌కుమార్, ఏలూరు జయరామయ్య అనే వ్యక్తులు చూపించారు. 60 లక్షలకు బేరాన్ని మధ్యవర్తులుగా ఒప్పించారు. ఈ మేరకు 19.01.2021న ఒకేసారి 60 లక్షలు చెల్లించేలా రాజంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పద్మా వతి చేత రిజిస్టర్ చేయించారు. ఈ మేరకు భూమి కొనుగోలు చేసిన శ్రీనివాసు లునాయుడు మన్నూరులోని స్థలం వద్దకు వెళ్లారు. ఆ స్థలం మన్నూరు సురేష్ రెడ్డిది అని చెప్పడంతో తమ డాక్యుమెంట్లను చూపించారు. అనిల్‌కుమార్, జయ రామయ్యలు చూపించిన భూమి సర్వేనంబరు 334లో ఉంది. దీంతో మోసం జరిగిందని భావించిన శ్రీనివాసులునాయుడు లింకు డాక్యుమెంట్ పరిశీలించారు. 2016 మార్చి 11న పుల్లంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 327/5 పేరుతోనే రిజిస్టర్ అయినట్లు తెలుసుకొన్నాడు. పుల్లంపేట సబ్‌రిజిస్టర్ ఆఫీసులో నకిలీ పత్రాలతో రిజిస్ట్రర్ చేసినట్లు స్పష్టం కావడంతో అసలు విషయం బయట ప డింది. పుల్లంపేటలోను, రాజంపేటలోను నకిలీ త్రాలతో రిజిస్ట్రర్ జరిగినట్లు నిర్ధా రణకు వచ్చి మన్నూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పుల్లంపేట, రాజంపేటల్లో రిజిస్టర్ చేసిన ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్‌లు ఒకరు తిరుపతి జిల్లాలోను, మరొకరు కడప జిల్లాలోను, ప్రస్తుతం పనిచేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు పోలీసులకు ఈ డాక్యుమెంట్లను బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేగాకుండా సచివా లయం ద్వారా ఈ స్థలానికి సంబంధించిన వివరాలను అధికారికంగా సర్వేకు దరఖాస్తు చేశాడు. ఈ మేరకు సర్వేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి తహశిల్దారుకు నివేదిక అందజేశారు. ఈ పత్రాలన్నింటిని పరిశీలించిన మన్నూరు పోలీసులు ఈ 60 లక్షల విలువైన స్థలం అమ్మకానికి సంబంధించి రాజంపేటకు పట్టణానికి చెం దిన అనిల్‌కుమార్, ఆకేపాడు అయ్యపురాజుపల్లెకు చెందిన చెవ్వు అశోక్‌కుమా ర్‌రెడ్డి, రాజంపేట పట్టణం సరస్వతిపురానికి చెందిన ఏలూరు జయరామయ్య, పెనగలూరు మండలం నాయుడువారిపల్లెకు చెందిన నారంరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, అనంతపురంజిల్లా నార్పల గ్రామానికి చెందిన కటారు సుబ్బారెడ్డిలపై ఐపిసి సెక్షన్ 120/బి), 416, 420, 467, 468, 506 సెక్షన్ల కింద, కుట్ర, ఫోర్జరి, విలువైన ఆస్తులు నకిలీ పత్రాలతో ఇక్రయించడం, మోసం చేయడం, బెదిరించి నట్లు మన్నూరు పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో రాజంపేట పట్టణంలో ఈ వ్యవహారం సంచలనం సృష్టించింది. మన్నూరు పోలీసులు కేసు నమోదు చేసిన నేపథ్యంలో నిందితుడు గత 10 రోజులుగా పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది.

## కమాండ్ కంట్రోల్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



రాయచోటి.అక్టోబర్ 17 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం అర్బన్ పోలీస్ కార్యాలయం నందు సోమ వారం కమాండ్ కంట్రోల్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అనంతరం ఆయన మాట్లాడుతూ రాయచోటి పట్టణ పరిధిలో నేరాలను అరికట్టేందుకు రద్దీ ఎక్కువ గల ప్రాంతాలు పాఠశాలలు డిగ్రీ కళాశాలలు పట్టణ శివారు ప్రాంతాలలోని రింగ్ రోడ్లు, వ్యాపార సముదాయాలు గల ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరి గిందన్నారు. నేరాలు అరికట్టేందుకు పట్టణంలో వందకు పైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 900 పైగా సీసీ కెమెరాలు ఏర్పా టు చేయడం వల్ల ప్రమాదాలు జరిగే ముందుగా లేదా జరిగి న తర్వాత వాటిని తెలుసుకోవడానికి సీసీ కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తా యన్నారు అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు నిరం తర కృషి చేసిన డిఎస్పీ శ్రీధర్, పట్టణ సీఐ సుధాకర్ రెడ్డిని అభినందించారు. మరియు సీసీ కెమె రాలను అమర్చడంలో కష్టపడి పనిచేసి విశేష పనితీరును కనబరిచిన రాఘవేంద్ర బాబును మరియు అతని టీం సభ్యులను అభినందించిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ మరియు పోలీస్ ఉన్నతాధికారులు.

**ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అడిషనల్ ఎస్పీ రాజ్‌కమల్**

అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రాయచోటి మరియు మదనపల్లెలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భార్యభర్తల మధ్య సమస్యలను పరిష్కరించే దిశగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌లు దోహదపడతాయని అన్నారు.

## వృథాగా పోతున్న మంచినీరు

### పైపు పగిలి 3 నెలలైనా మరమ్మతులు శూన్యం

### పట్టించుకోని అధికారులు - నాయకులు



పగిలిన మంచినీటి పైపులైను

నందలూరు, అక్టోబరు 17 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని బస్టాండు నుండి అరవపల్లెకు వెళ్లే ప్రధాన రహదారిలో పోలీసుస్టేషన్ వద్ద మంచినీటి పైపులైను పగిలి 3 నెలలైనా ఇంతవరకు దానికి మరమ్మతులు చేసిన దాఖలాలు లేవని స్థాని కులు విమర్శిస్తున్నారు. ప్రతిరోజు పగిలిన పైపుల నుంచి వచ్చే నీరు వల్ల రహ దారిలో వెళ్లేందుకు పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందిగా మారిందని అంతేగాకుండా ఆ నీరు మొత్తం వెళ్లి రోడ్ల పక్కన ఉన్న దుకాణాల మధ్య పోతు న్నాయి. ఆ నీరు దుకాణాల వద నిలవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతు న్నామని దుకాణదారులు వాపోతున్నారు. దుకాణాల ముందు ఉన్న నీటిని చూసి కొనుగోలు చేసేవారు రావడంలేదని వాపోతున్నారు. ఇదే రహదారి గుండా అధికా రులు, నాయకులు ప్రతినిత్యం తిరుగుతూ ఉంటారని అయినా దీనిని గురించి పట్టించుకొన్న దాఖలాలు లేవని స్థానికులు అంటున్నారు. ఎన్నికలు ముందు మీకు ఏమి కావాలన్నా చేస్తామంటారు.. ఎన్నికలు ముగిసిన తర్వాత మీరు ఎవరో అన్నట్లు వ్యవహరిస్తుంటారు. ప్రధాన రహదారిలోనే ఇలా ఉంటే చిన్న చిన్న వీధుల్లో పైపులు పగిలిగే వారి పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు నని స్థానికులు, దుకాణదారులు ప్రశ్నల జల్లులు కురిపిస్తున్నారు. దీనిపై అధికారులు, నాయకులు ఎలా స్పందిస్తారో గాలికొదిలేస్తారో వేచి చూడాల్సిందే.

# గృహనిర్మాణ లక్ష్యాన్ని నిర్ధిష్ట ప్రణాళికతో పూర్తి చేయండి

### అధికారులకు కలెక్టర్ విజయ్‌రామరాజు ఆదేశాలు





కడప.అక్టోబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న జగనన్న గృహ నిర్మాణాలు నిర్దేశిత లక్ష్య సాధనను పూర్తి చేయాలని, ప్రతి అంశంలోనూ పురోగతి సాధించాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభావనం నుండి జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహనిర్మా ణ పనుల పురోగతి, మౌలిక వసతులు, జగనన్న సంపూర్ణ గృహహక్కు, ఓటీఎస్ ప్రక్రియల యాక్షన్ ప్లాన్‌తో పాటు అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు తీరు, పురోగతి, సర్వీసు రిక్వెస్టులు-పరిష్కారాలు తదితర అంశాలతో కూడిన ఎజెం డాలపై మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి హౌసింగ్ ఇంజినీర్ అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు నేరుగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్త స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరూ.. నిబద్ధతతో పని చేయాలన్నారు. మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు లక్ష్య సాధన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి వారం ప్రగతి నివేదికలు అందజేయాలన్నారు. ప్రధానంగా జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆయా మండలాలు, మున్సి పాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ పూర్తయినవి, పూర్తి కానివీ, గ్రౌండింగ్ స్టార్ట్ అయినవి, మేస్త్రీలతో టైఅప్, ఇసుక, ఐరన్, సిమెంట్ మొదలైన మెటీరియల్, ఫైనా న్స్ అసిస్టెన్స్ మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి.. నిర్మాణ పలను లను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న గృహనిర్మాణాలలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వక పూర్తి అవగాహనతో లక్ష్యాలను అధికమించాలని అన్నారు. అధికారులు సమావేశానికి వచ్చేముందు సమగ్ర నివేదికాలతో అవగాహన కలిగి అడిగిన ప్రశ్నలకు ఖచ్చితమైన సమాధానం చెప్పాలని అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలన్నారు.

# టి. సుదం, ఎస్సీ కాలనీ ఇండ్లలోకి నీరు

### ఆందోళనలో ఎస్సీ కాలనీ వాసులు - సహాయ చర్యలు చేపట్టిన పోలీసులు, ప్రజాప్రతినిధులు





పెద్దతిప్ప సముద్రం, అక్టోబరు 17 ప్రభాతవార్త

అసలే అర్ధరాత్రి మరోపక్క భారీ వర్షం ఒక్క సారిగా వరద నీరు కాపురముంటున్న ఇండ్లలోకి ప్రవేశించడంతో ఉలిక్కిపడ్డ ఎస్సీ కాలనీ వాసులు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పిటిఎం మండలానికి చెందిన టి. సదు గ్రామపంచాయతీలో గల ఎస్సీ కాలనీ లో భయాందోళన కలిగించే వాతావర ణం చోటు చేసుకుంది. టీ సదుం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఆదివారం అర్ధరా త్రి 12 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా భారీ వర్షాలు కారణంగా వాగు వంకల వరదల నీరు ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న ఇండ్లలోకి నీరు రావడంతో ఘాటు నిద్రలో ఉన్న పిల్లలు. వృద్ధులు మహిళలు. వారితో పాటు తమ ఇంటి యజమాను లు ఆందోళనకు గురై కేకలు వేస్తూ తమ పిల్లలను. వృద్ధులను ఎత్తుకొని తమ ఇళ్లలో ఉన్న సామగ్రిని వదిలేసి బస్టాండ్ వద్దకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని చేరుకున్నారు. ఎస్సీ కాలనీ వాసులు మాట్లాడుతూ ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి అందులో చేరుతుందని వాగు వంకల ద్వారా సమీపంలో పెద్ద కాలువ ఉన్న మార్గాన వరద నీరు చెరువుకు వర్షపు నీరు అధికమై పెద్ద కాలువ కట్ట నీటి ప్రవా హానికి తెగిపోవడంతో ఆ నీరు మొత్తం ఎస్సీ కాలనీలో దాదాపు 70 ఇండ్లలో ఎక్కు వ శాతం తో నీరు చేరుకుందని ఎస్సీ కాలనీ వాసులకు వానతో ముంచెత్తింది అని ఆందోళన చెందారు. నీరు ఇళ్లలోకి చేరడంతో బియ్యం బస్తాలు. వంట సరుకులు. బట్టలు తదితర వస్తువులు నీటిలో మునిగిపోయాయి వాపోయారు. అయితే అర్ధ రాత్రి 12 గంటల ప్రాంతంలో తమ ఇళ్లలో నీరు రావడం ఎస్సీ కాలనీ మొత్తం నీరు మోకాలు వరకు రావడంతో కరెంటు షార్ట్ అవుతుందేమో అని ఒక పక్క మరోపక్క కరెంటు తీస్తే అంధకారంలో ఏం జరుగుతుందో అని దిక్కుతోచని స్థితి తో ఎస్సీ కాలనీ వాసులు ఉన్న తరుణంలో అక్కడి విషయాన్ని గుర్తించిన బాస్ నాయకులు నాగరాజు కదిరప్ప రాజు కలిసి వెంటనే వారి కసువు పల్లి పవర్ ఆఫీసర్. పిటిఎం ఎస్ఐ మధు రామచంద్రుడుకు సమాచారమిచ్చారు. వెంటనే అర్ధరాత్రి 12 గంటల్లో సంఘటనా స్థలానికి చేరుకొనిసహాయ చర్యలు చేపట్టారు. ఎంపీపీ మహమ్మద్ ఎంపీడీవో గిరిధర్ రెడ్డి. ఇన్చార్జ్ తాసిల్దార్ విద్యాసాగర్. స్థానిక సర్పంచ్ శారద ముని వెంకట. ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి. బూర్ల పల్లి సర్పంచ్ సుబ్బిరెడ్డి. ఏపీఎం సాంబశివ. అక్కడికి చేరుకుని అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. బాధి తుల కుటుంబాలకు సహాయంగా ఐదు కేజీల బియ్యాన్ని ఇన్చార్జ్ తహసిల్దార్ విద్యా సాగర్. ఎంపీపీ మొహమ్మద్లు పంపిణీ చేశారు. ఎస్సీ కాలనీలో పిఆర్‌ఏ ఈ నిరంజ న్ కుమార్. ఎస్ఐ మధు రామచంద్రుడు. ఏపీఎం సాంబశివ. సర్పంచులు శారద ముని వెంకట. సుబ్బిరెడ్డి. ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి. జిల్లా ఎస్సీ ఎస్టీ మోనిటర్ కె.వి. రమణ. సచివాలయ సిబ్బంది. వైసీపీ నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి. ట్రాన్స్ కో సబ్ స్టేషన్ సుధాకర్. వీఆర్వో వరదరాజులు. బాస్ నాయకులు రమణ. సోము. బ్యాంకు నాగరాజు బాధితులకు సహాయ సహకారాలు అందించారు.

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం

### టిడిపి నాయకులు జయరామ్‌నాయుడు

**మదనపల్లె, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**



ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామనేని జయరామ్‌నాయుడు తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం కక్షసాధింపు చర్యగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులపై కేసులు నమోదు చేస్తోందన్నారు. మూడు రాజధానుల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి ప్రజలను అన్ని విధాల మోసం చేస్తున్నారన్నారు. ఓవైపు నిరుద్యోగ సమస్య, మరోవైపు రైతుల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మంత్రులు కూడా దోపిడినే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొన్నారన్నారు. ప్రజలను విస్మరించిన ప్రభుత్వానికి రోజులు దగ్గరపడుతున్నాయన్నారు. 2024ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మళ్ళీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు పదవీబాధ్యతలు చేపడితేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు.

## మదనపల్లెలో ఉపాధి పరిశ్రమ ఏర్పాటు

### పారిశ్రామికనేత జిఎన్‌నాయుడు వెల్లడి

**మదనపల్లె, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**



మదనపల్లెలో మహిళలకు ఉపాధి కల్పించేందుకు ఫ్యాషన్ డిజైన్ పరిశ్రమ త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రముఖ పారిశ్రామిక వేత్త జిఎన్.నాయుడు తెలిపారు. సోమవారం ఆయన రాటకొండ ఆనందనాయుడు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మదనపల్లెపైన ఉన్న మక్కువతో గతంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఆరేళ్ళ పాటు వాటర్ ట్యాంకుల ద్వారా ఉచితంగా నీటిసరఫరా చేశామన్నారు. వెయ్యిమంది మహిళలకు ఉపాధే లక్ష్యంగా ప్యాషన్ డిజైన్ పరిశ్రమ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇక్కడ తయారైన వస్తువులను బయట ప్రాంతాలకు ఎగుమతి చేయడం జరుగుతుందన్నారు. మదనపల్లె మహిళలకు ఫ్యాషన్ డిజైన్ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాటకొండ ఆనంద్, సురేష్, ప్యాషన్ డిజైనింగ్ నిపుణులు రాధిక, అనామికలు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా ఎంపికలు

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**



మండల స్థాయి క్రీడా ఎంపికలు ఈనెల 19 నుంచి 20వరకు నిర్వహిస్తామని ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. స్కూల్ గేమ్స్ పెడరేషన్ మండల స్థాయి ప్రతినిధి పి.శివశంకర్ మాట్లాడుతూ అండర్-14, అండర్-17 క్యాటగిరిలలో వివిధ క్రీడల్లో ఎంపికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఎంపికలకు మండలానికి చెందిన విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

## పట్టభద్రులు ఓటారుగా నమోదు చేసుకోండి

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటారుగా నమోదు చేసుకోవాలని పట్టభద్రులను మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసులు కోరారు. సోమవారం నుంచి నాలుగు రోజులు పాటు నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమానికి మండల విద్యాధికారి ప్రారంభించారు. ఓటారు నమోదు ఆవశ్యకథను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిలు బ్రహ్మానందం, రాజేంద్ర, గుర్రప్ప, మండల ఉపాధ్యాయ, ఉపాధ్యాయనీలు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీస్‌లపై దృష్టి సారించాలి

**కురబలకోట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**



ఇంజనీరింగ్ విద్యార్థులు సాఫ్ట్‌వేరు వైపే కాకుండా సివిల్ సర్వీస్‌పై దృష్టి సారించాలని ఢిల్లీ దూరదర్శన్ విశ్రాంత అడిషనల్ డైరెక్టర్ జనరల్ రేవూరు పద్మనాభరావు అన్నారు. సోమవారం మిట్స్ కళాశాలలో మోటివేషనల్ లెక్చరర్ ఫర్ సివిల్ సర్వీస్ ఆస్పిరెంట్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ భారత పౌర సేవలకు మారుపేరన్నారు. భారత పరిపాలన వ్యవస్థలో సివిల్ సర్వీస్ అతి ముఖ్యమైన దన్నారు. భారతీయ పార్లమెంటరీ ప్రజాతంతు వ్యవస్థలో పరిపాలన గురుతర భాద్యత సివిల్ సర్వీసిదే అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్, రవికుమార్, సతీష్‌హెగ్డే, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టభద్రులను ఓటార్లుగా నమోదు చేయించండి

**కురబలకోట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పట్టభద్రులను ఓటర్లుగా నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్ అన్నారు. సోమవారం ఎంపిడిఓ కార్యా లయంలో సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 7వ తేది వరకు ఓటరు నమోదుకు అవకాశం కలదన్నారు. సాధారణ డిగ్రీలు, డిప్లమా, ఇంజనీరింగ్, మెడిసిన్‌లో కలిగిన వారు ఓటారుగా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. పట్టభద్రులు ఓటారుగా వెబ్‌సైట్ లో కూడా నమోదు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ అవకశాన్ని పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అభివృద్ధిపథంలో ఎర్రబల్లి పంచాయితీ : సర్పంచ్

**కురబలకోట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**



ఎర్రబల్లి గ్రామ పంచాయితీలో ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి సహాయ సహకారాలతో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టినట్లు ఆ గ్రామ సర్పంచ్ నాగ రత్న ఈశ్వర్ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఎన్ఆర్ఈజిఎస్ కింద ఎర్రబల్లి, కంటేవారిపల్లె పాఠశాలలకు రూ.15లక్షలతో ప్రహరీగోడలను నిర్మించా లన్నారు. చెన్నామర్రి, బాపనపల్లెలో తాగునీటిసమస్య పరిష్కారం కోసం రూ.4 లక్షల వ్యయంతో మోటార్లు పైపులైన్ లను ఏర్పాటు చేశామన్నారు. చెన్నామర్రి, కంటేవారిపల్లె, సింగన్నగారిపల్లె, ఎర్ర బల్లిలో మంచినీటి పైపులైన్లను ఏర్పాటు చేసి తాగునీటి సమస్య పరిష్కరించా మన్నారు. కొత్తగా 200మందికి ఫించన్లు మంజూరు చేయించామని తెలిపారు. ఇండ్లులేని పేదలకు 90రోజుల పథకం కింద 52మందికి, సొంత స్థలాలు ఉన్న వారికి 100మందికి పక్కా గృహాలను మంజూరు చేయించామని చెప్పారు. రూ.80లక్షలతో నూతన సచివాలయ భవనం, ఆర్బీకే, వెలెనెస్ సెంటర్ల భవనాలను నిర్మించామన్నారు.

## చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

**బి.కొత్తకోట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**



మండలంలోని మొగసాలిమర్రి వద్దగల మద్దెమ్మ ఆలయంలో జరిగిన చోరీ కేసులో నిందితుడైన ములకలచెరువు మండలం వేపూరికోటకు చెందిన ఆదినారాయణ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని మొగసాలిమర్రి గ్రామ సమీపంలో వెలసిన మద్దెమ్మ ఆలయంలో మూడు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోకి చొరబడి హుండీ తాళాలు పగులగొట్టి అందులోని రూ.4వేలు నగదు చోరీ చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీ కెమెరాల్లో పరిశీలించి నిందితుడు ములకలచెరువు మండలం వేపూరికోటకు చెందిన ఆదినారాయణగా గుర్తించి సోమవారం కాండ్లమడుగు క్రాస్ వద్ద అతడిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితుడు వద్ద నుండి రూ.3,600 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

## వాల్మీకులను ఎస్టీల్లో చేర్చాలి

**రాయచోటి టౌన్.అక్టోబర్ 17 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం వాల్మీకి సంఘ నేతలు వాల్మికి కుల బంధువులు కలిసి వాల్మీకి లను ఎస్టీ జాబితాలో పునరుద్దరణ చేయాలని విజయవాడలో సత్యాగ్రహ దీక్ష చేస్తున్న పెనుగొండ ఈశ్వరయ్య నైతిక మద్దతుగా రిలే నిరా హార దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలోఓ మండ్ల రామాంజినేయులు, బండపల్లె ప్రతాప్, నాగమణి, మండ్లశ్రీనివాసులు, మండ్ల రామచంద్ర, నాయుని రామయ్య, మండ్ల మహేష్, జంగిటి సూరి, మండ్లసూరి, మండ్ల నాగరాజు, దాల్ సుజిత్, సగిలి సరేంద్ర బాబు, బి.నవీన్, బి.సాయిప్రముఖ్, ఎం.సతీస్, నాగేంద్రబాబు, రెడ్డిశ్రావణ్, కార్తీక్, నాగేంద్ర, జి.మోహన్, జి.చంద్రశేఖర్, జె.రాజశేఖర్, గడ్డం వెంకటయ్య, గువ్వల బుజ్జిబాబు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

**సంబేపల్లి.అక్టోబర్ 17 ప్రభాతవార్త**



కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి లోని దేవపట్ల గ్రామం ఎస్టీ కాలనీ సమీపంలో సోమవారం స్కూటర్‌ను ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో ఇరువురికి గాయాలయ్యాయి. పోలీస్‌లు వివరాలు మేరకు సంబేపల్లెకు చెందిన పవన్ కుమార్, రెడ్డి రాజేశ్వరి భార్యాభర్తలు ఇరువురు ద్వి చక్రవాహనంలో కలకడకు వెళ్తుండగా ట్రాక్టర్ ఢీకొనడంతో ఇరు వురికి గాయా లయ్యాయి. గాయపడ్డ వారిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

## 6వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

**జమ్మలమడుగు, అక్టోబరు 17, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు టౌన్ 6వ వార్డులో నాగులకట్ట వీధి వద్ద గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజల సమస్యలను ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి తెలుసుకున్నారు. వారి సమస్య ల పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ శివమ్మ, మార్బుల్ శ్రీను, సింగరయ్య, నరసింహులు, డీలర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై గుంతలను పూడ్చాలి

**ప్రొద్దుటూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త**



ప్రొద్దటూరులోని రహదారులు భవన ముల శాఖ గెస్ట్ హౌస్ దగ్గర ప్రధానమైన దారిలో గుంతలు పూర్చక వర్షం పడితే మోకాలు లోతైన పెద్ద గుంతలు అలానే ఉన్నప్పటికీ అధి కారులు పూడ్చే పని ఇంతవరకు చెయ్యలేదని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ కార్యదర్శి జాఫర్, రెహమాన్ విమర్శించారు. వర్షం పడి నప్పుడు గుంతలల్లో నీళ్లు నిలిచి అలానే ఉండటంతో వాహనదారులకు గుంతలు కనిపించక కింద పడే అవకాశం ఉందని, ద్విచక్ర వాహనాల పరిస్థితి పక్కన పెడితే పెద్ద వాహనాలు కూడా ఆ గుంతలల్లో వెళ్లలేజు పరిస్థితని, అందులో నీళ్లు ఉండ టంతో వేగంగా వచ్చే వాహనాలు అందులోకి దిగితే కింద పడి అవకాశం ఉందన్నారు. ఇప్పటికే చాలా మంది అక్కడ కింద పడి గాయలపాలయ్యారన్నారు. దీనికి నిరసనగా సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో నిరసన చెయ్యడం జరిగిందని ఇప్ప టికైనా అధికారులు బాధ్యతగా రోడ్ల పైన ఉన్న గుంతలని పూడ్చి ప్రజల క్షేమం కోరాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ కార్యదర్శి జాఫర్ సాధక్, ఏఐసీసీటీయు ఎస్ఏ రెహమాన్, నాయకులు జమీర్, అల్లబకాస్, చోటు, నాగార్జున పాల్గొన్నారు.

## సేవకు సన్మానం

**ప్రొద్దుటూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త**



ఎర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామంలో ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధా శ్రమం 2 వ వార్షికోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలను గుర్తించి పసుపుల వెంకటమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపుల సుబ్బ రాయుడును సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారులు అంబంటి కృష్ణారెడ్డి,సినీ కమెడియన్ భూపతి రాజు రఘుపతి రాజు,పోరుమామిలా చిత్త ప్రతాపరెడ్డి పాల్గొన్నారు. పసుపుల సుబ్బ రాయుడు మాట్లాడుతూ ఇంత గొప్ప కార్యక్రమానికి మమ్మల్ని ఆహ్వానించి సన్మానించిన ఫౌండర్ నాగేంద్రకు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పల్లెటూర్లు మరిచారు.. విద్యుత్ ఛార్జీలు పెంచారు

**బద్వేలు రూరల్, అక్టోబరు 17 ప్రభాతవార్త :**



పట్టణానికి పట్టుకొమ్మలు పల్లెటూర్లను ప్రభుత్వం మరిచిందని, విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచడం దారుణ మని రైతులు వ్యవసాయ విద్యుత్ ఛార్జీలు కూడా తగ్గించకుండా విధించిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని టీడీపీ యువ నాయకులు రితీష్ రెడ్డి అన్నారు. సోమవారం బద్వేలు మండల పరిధిలోని నందిపల్లి, వనంపుల, బాలాయపల్లి, కొత్త చెరువు, కోనసముద్రం, తిప్పనపల్లి గ్రామాలలో బాదుడే బాదుడు కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు రితీష్‌రెడ్డి మాట్లాడుతూ పల్లెటూర్లలో చినుకు పడితే చిత్తడిగా మారుతున్నాయన్నారు. కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గ టీడీపీ రాష్ట్ర ఉపాధ్య క్షులు ఘూన్సి, మండల టీడీపీ అధ్యక్షులు బసిరెడ్డి రవి కుమార్ రెడ్డి, తెలుగుదేశం యువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ బాష, టీడీపీ నాయకులు మణ్యం రామిరెడ్డి, కొంకుల రాంబాబు, మిరియం మల్లెం కొండయ్య, మన్యం సుధాకర్ రెడ్డి, యల్లయ్య, సమ్మెట ఐజయ్య, వల్లాటి దానం, మారయ్య, అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నక్షత్ర తాబేలు అటవీ అధికారులకు అప్పగింత

**సుండుపల్లె.అక్టోబర్ 17 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని సచివాలయ సర్వేయర్ యోగనందరెడ్డి విధుల్లో భాగంగా రాయచోటికి వెళ్లి వస్తుండగా రాచమవాండ్లపల్లె దగ్గర రోడ్డుపై లభించిన నక్షత్ర తాబేలు పట్టి ఎఎస్ఐ వెంకట రమణ ద్వారా ఫారెస్ట్ అధికారులుకు అప్పగించారు.

## 26, 27తేదీల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశం

**బ్రహ్మంగారి మఠం, అక్టోబరు 17 ప్రభాతవార్త :**



కడప నగరంలో అక్టోబరు 26, 27 తేదీలలో విద్యా రంగ పరిరక్షణకై నిర్వహించే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు బ్రహ్మంగారి మఠం మండలంలోని ఇంటిగ్రేటెడ్ బాలుర వసతిగృహంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి యర్రంపల్లె అజయ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలు అక్టోబరు 26, 27 తేదీలలో కడప నగరంలో నిర్వహించనున్నామని వారు తెలిపారు. విద్యా రంగ సమస్యలు పరిష్క రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రభుత్వ విద్యా రంగాన్ని విచ్చిన్నం చేసి కార్పోరేట్ రంగానికి రెడ్ కార్పెట్ పరుస్తుందన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పూటకు ఒక జీవో తీసుకువస్తూ పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తోందన్నారు. ఈ సమావేశా లకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్య నాయకత్వం హాజరవుతున్నారని వారు తెలిపారు. కావున కడప నగరంలో జరగనున్న రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో మండల సహాయ కార్యదర్శి సందీప్, కాశీ, చందు, విద్యార్థినీ, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## పసిపాప అపహరణ...బంగారు నగలు చోరీ

**గాలివీడు.అక్టోబర్ 17 ప్రభాతవార్త**



పసిపాపకు మత్తుమందు ఇచ్చి అపహరించిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. తల్లిదండ్రుల కథనం మేరకు ఈ సంఘటన గాలివీడు మండలం తూముకుంట కస్పాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తూముకొండ పంచాయతీ కస్పాలో నివాసం ఉండే గంగసాని నాగార్జున, ఉమాదేవిల కుమార్తె నికిత 10 సంవత్సరాలు వయస్సు సత్యసాయి జిల్లా ఓడిసి గ్రామంలో ఆరవ తరగతి చదువుతున్నది. సెలవులకు ఇంటికి వచ్చిన నిఖిత ఈ నెల 13వ తేదీన తన బర్త్‌డే జరుపుకుని వెళ్దామని పాఠశాలకు వెళ్లకుండా ఇంటి దగ్గరే ఉన్నదని తల్లి దండ్రులు తెలిపారు. సోమవారం మద్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఇంటికి వెనుక వైపున పొలంలో ఉన్న చింత చెట్టు కింద ఒక్కతే చింతకాయలను దంచుకుంటుండగా ఇద్దరు వ్యక్తులు తనను బలవంతంగా లాక్కెళ్లి, కొద్ది దూరంగా తనను కొట్టారని ఆపాప తెలిపింది. ఈ పాపను అపహరించి నగలను దోచుకు వెళ్లి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని మహిళా పోలీస్‌కు తెలియజేశారు.

## లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటి చైర్మన్‌గా కర్నపు విశ్వనాధరెడ్డి

**రామాపురం.అక్టోబర్ 17 ప్రభాతవార్త**



లక్కిరెడ్డిపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కమిటి సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం నుంచి సోమవారం ఉత్తర్వులు జారీ అందినట్లు మార్కెట్ కమిటి చైర్మన్ కర్నపు విశ్వనాధ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రామాపురంలో సోమవారం ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటి చైర్మన్‌గా కర్నపు విశ్వ నాధరెడ్డి, ఉపాద్యక్షులుగా షేక్ షాజహాన్ మరో 14 మంది సభ్యులను నియ మి స్తూ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి స్థానిక శాసన సభ్యులు గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శిగా రవిశంకర్ రెడ్డి

**రామాపురం.అక్టోబర్ 17 ప్రభాతవార్త**



రాజంపేట పార్లమెంట్ తెలుగుయువత కార్యదర్శిగా పప్పిరెడ్డి రవిశంకర్ రెడ్డిని ఎంపిక చేస్తూ రాష్ట్ర జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఉత్తర్వులు జారీ చేశారని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పదవి ఇచ్చి నందుకు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, రాయచోటి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆర్.రమేష్ కుమార్‌రెడ్డికి, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు నవీన్‌కుమార్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడిపి పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి టిడిపి విజయానికి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా తన వంతు కృషి చేస్తానన్నారు.

## రైల్వేకోడూరు నియోజకవర్గ సమస్యలు సిఎం దృష్టికి : ఎమ్మెల్యే కొరముట్ల



ముఖ్యమంత్రిని కలిసిన కొరముట్ల, ముద్దా బాబుల్‌రెడ్డి, పాటూరు శ్రీనివాసులరెడ్డిలు,

**రైల్వేకోడూరు రూరల్, చిట్వేలి అక్టోబరు 17 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని అత్యంత సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి సోమవారం తీసుకెళ్లినట్లు రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ప్రభాతవార్తతో తెలిపారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు చూపిస్తున్న ఆదరణపై సిఎంతో ముచ్చటించినట్లు కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపి ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటి ప్రజలు అందిస్తారన్న విషయాన్ని సిఎంకు తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, పుల్లంపేట కన్వీనర్ ముద్దా బాబుల్‌రెడ్డి, చిట్వేలి నియోజకవర్గానికి చెందిన క్లాస్-1 కాంట్రాక్టర్ పాటూరు శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

## గడపగడపలో ఎమ్మెల్యేకి బ్రహ్మరధం

**గాలివీడు.అక్టోబర్ 17 ప్రభాతవార్త**



ప్రతి కుటుంబానికి పథకాలను అందిస్తున్న జగన్ ప్రభుత్వం అని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గాలివీడు మండలంలో పర్యటించిన ఆయన గాలీవీడు 2 సచివాలంయం పరిధిలోని అరవీటివాండ్లపల్లె, నాయునివారిపల్లె, ఉత్తరగడ్డ హరిజనవాడ, చిలకలూరిపేటలో గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. నవ రత్నాలలో భాగంగా ప్రతి కుటుంబానికి పథకాలు ద్వారా లబ్దిపొందిన వివరాలతో పొందుపరిచిన కరపత్రాలను వారికి అందజేస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో ఎంపిపి జల్లా సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపిపి మిట్టపల్లె యధుభూషణ్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు ఆవుల నాగభూషణ్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఖాదర్ మోహిద్దీన్ (ఎస్కే), పలవురు వైసీపీ నాయకులు, తహశీల్దార్ దైవాదీనం, ఎంపిడివో శేఖర్‌నాయక్, సింగిల్ విండో ప్రెసిడెంట్ వేదమూర్తిరెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి, యంపిటిసి సరస్వతి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలన

**రాయచోటి టౌన్.అక్టోబర్ 17 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లా నూతన కేంద్రీయ విద్యాలయం నిర్మించేందుకు సోమ వారం జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ స్థల పరిశీలన చేశారు. రాయచోటి పట్టణంలోని మాసాపేట గ్రామం వరిగ పాపిరెడ్డి గారిపల్లె నందు సర్వేనంబర్ 1189-2-3లో ఐదు ఎకరాల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌బివో రంగస్వామి, సర్వేయర్ రెడ్డెప్ప పాల్గొన్నారు.

## సొంత భవనాల హక్కు పత్రాల కోసం సర్వే

**రామాపురం.అక్టోబర్ 17 ప్రభాతవార్త**



మండలంలో సొంత ఇల్లు కలిగిన వారి కోసం కేంద్ర ప్రభుత్వం భాగస్వామిత్వ అన్నా నినాదంతో సోమవారం ఇండ్ల కొలతలు చేపట్టారు. సొంత యజమాని ఇంటిలో ఉంటే ఆ యజమాని పేరుతో హక్కు పత్రం మంజూరు చేస్తారని ఎవరైతే బాడుగకు ఉంటారో వారి పేర్లతో కూడా హక్కు పత్రాలు మంజూరు చేస్తారని సర్వే అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్లగుట్టపల్లె, నీలకంఠ్రావుపేట, కల్పనాయుని చెరువు, కుమ్మరపల్లె, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలు అందించండి

**వేంపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త :**



వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి మన్ననలు పొందాలని వేంపల్లె సర్పంచి ఆర్.శ్రీనివాసులు అన్నారు. వేంపల్లెలోని పులివెందుల రోడ్డులోని రాజా తోటలో నూతనంగా కొత్త డిజైన్‌లతో ఏర్పాటు చేసిన శ్రీసావిత్రి బొటిక్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వహకుడు అబ్దుల్‌కు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టరు సల్మా, వైఎస్ఆర్‌సీపీ జిల్లా యువజన విభాగం కార్యదర్శి కసిరెడ్డి ఆదినారాయణరెడ్డి, బ్రహ్మ, భూషణ్, తాజుద్దీన్, యోగ, పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పుస్కారం అవార్డు అందుకున్న బి.ఎస్. నారాయణరెడ్డి

**పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 17ప్రభాతవార్త:**



ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బిఎస్. నారాయణరెడ్డిని సంఘ సేవకులు సేవలను గుర్తించి ఎద్దుల పెద్ద శేషమ్మ, అనాధాశ్రమం ఉత్త సేవా పురస్కార అవార్డుకు ఎంపిక చేశారు. బి.ఎస్. నారాయణరెడ్డికి ఈ పురస్కారాన్ని కడప జిల్లా యర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామంలో ఉన్న ఎద్దుల పెద్దశేషమ్మ, అనాధాశ్రమం రెండవ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా కృష్ణారెడ్డి, ప్రభుత్వ రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు, జడ్పీటిసి టి. బాలయ్య, చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, రంగసముద్రం సర్పంచ్, పోరుమామిళ్ళ ఎంపిటిసి రమణ, సినీ హాస్యనటుడు గౌతమ్ రాజుల చేతుల మీదుగా అవార్డు మేమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బి.ఎస్. నారాయణరెడ్డి మాట్లాడుతూ అవార్డు అందించిన వై. నాగేంద్రకు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. నేను సమాజసేవ చేయడానికి అవసరమైనప్పుడు మాబంధువులు ఆర్థిక సహాయం అందచేయడంతో ఇంత గొప్ప సేవ చేస్తున్నానన్నారు.

## సిసి రోడ్డును పరిశీలించిన మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్

**పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 17ప్రభాతవార్త:**



పోరుమామిళ్ళ మేజర్ పంచాయతీలోని స్టార్ స్కూల్ దగ్గర ఉన్న సిసి రోడ్డును సోమవారం సర్పంచ్ యనమల సుధాకర్, ఈవో సుబ్బారెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు నాణ్యమైన రోడ్లు వేయాలని కాంట్రాక్ట్‌లకు చెప్పారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు నెంబర్ హాఫిజ్, మైనార్టీ నాయకులు రహ్మాతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీపై వివక్షత మానుకోవాలి

### జనసేన నాయకులు నందకిషోర్

**పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 17ప్రభాతవార్త:**



గత ఆదివారం విశాఖపట్నంలో జనసేన నాయకులు, కార్యకర్తలు వీర మహిళలపై సెక్షన్-37పై కేసులు బనాయించి వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్యఅని పోరుమామిళ్ళ మండల నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య, బద్వేలు నియోజకవర్గ నాయకులు నందకిషోర్, ఉమ్మడి కడప జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ పొరపాటు వెంకటేష్‌లు పేర్కొన్నారు. సోమవారం పోరుమామిళ్ళ జనసేన పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ప్రజా సమస్యలు గాలికి వదిలేసి ప్రజా సమస్యలపై పోరాడే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. జనవాణి కార్యక్రమాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశ్యంతో జనసేన కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారని, ఈ విధమైన దుర్మార్గపు చర్యలు అధికార పార్టీ మానుకోవాలని లేదంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్‌రెడ్డి, నియోజకవర్గం నాయకులు నరసింహ, ఇమ్రాన్, పుల్లయ్య, అశోక్, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికతో ఆర్థిక స్థిరత్వం : ఆచార్య రఘునాధరెడ్డి

**వైవీయూ, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**



వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ అలవాటును పెంపొందించుకోవడం ద్వారా ఆర్థిక స్థిరత్వం లభిస్తుందని యోగివేమన విశ్వవిద్యాలయం వాణిజ్య విభాగం ఆచార్యులు ఎస్. రఘునాధ రెడ్డి అన్నారు. వైవీయు, ఎన్ఎస్డీఎల్ సంయుక్త ఆధ్వర్యంలో " పర్సనల్ ఫస్ట్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ అండ్ ఐ పి ఓస్ " అనే అంశంపై వెబినార్ ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య రఘునాథరెడ్డి కీలకోపన్యాసం చేస్తూ వ్యక్తిగత బడ్జెట్లో ఆదాయం, ఖర్చు, పొదుపు, పెట్టుబడులు ఇలా విడగొట్టు కొని ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లడం ద్వారా ప్రస్తుత అవసరాలు అలాగే భవిష్యత్తు అవసరాలు అన్నీ సులభంగా తీరుతాయన్నారు. బడ్జెట్‌ల అలవాటు అనవసరమైన ఖర్చులను నివారించి ఆర్థిక క్రమశిక్షణను అలవాటు చేస్తుందన్నారు. నేషనల్ డిపాజిటరీ సెక్యూరిటీ లిమిటెడ్ (ఎన్.డి.ఎస్.ఎల్) రిసోర్స్ పర్సన్ ఎం.వి.నరసింగరావు మాట్లాడుతూ వ్యక్తిగత ఆర్థిక ప్రణాళిక, ఐపివోల గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుత అవసరాలు అలాగే భవిష్యత్తు అవసరాలు అన్నీ సులభంగా తీర్చుకునే విధంగా డబ్బుతో వ్యవహరించడమే వ్యక్తిగత ఫైనాన్షియల్ ప్లానింగ్ లక్ష్యమన్నారు. సీడీఎస్ఎల్ ప్రాంతీయ మేనేజరు వి.శివ ప్రసాద్ మాట్లాడుతూ ఉన్నంతలోనే చక్కటి ప్రణాళికతో కొంతమంది ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తుంటే మరికొందరు ఆదాయం ఉన్నప్పటికీ ఆర్థిక ఒడిదొడుకులకు లోనవుతున్నారని ఉదహరించారు. ఈ కార్యక్రమంలో సహ ఆచార్యులు డా.విజయభారతి, డా.హరినాధ్, అధ్యాపకులు మహమ్మద్ రఫీ, డా.రజనీ, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో లోకేష్ పర్యటన విజయవంతం చేయండి

### రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పిలుపు

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**



అక్రమంగా అరెస్టు అయిన ప్రొద్దుటూరు టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ మంగళవారం ప్రొద్దుటూరు పర్యటనను విజయవంతం చేసేందుకు టిడిపి నాయకులు కార్యకర్తలు తరలి రావాలని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పిలుపునిచ్చారు. నారా లోకేష్ కడప నుండి మధ్యాహ్నం ప్రొద్దుటూరు కు చేరుకొని స్థానిక రిలయన్స్ పెట్రోల్ బంకు నుండి ఆర్టీసీ బస్టాండ్ మైదుకూరు రోడ్డు శివాలయం సెంటర్ రాజీవ్ సర్కిల్ తాత్కాలిక కూరగాయల మార్కెట్ మీదుగా ప్రవీణ్ రెడ్డి నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం అందించనున్నట్లు ఆయన తెలిపారు. కావున ప్రొద్దుటూరు నియోజకవర్గ పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం. చేయాలని పిలుపునిచ్చారు.

**వేలం ప్రకటన**

పెండ్లిమర్రి ఆసుపత్రి ఆవరణంలో పాత ఇనప రేకులు, ఇనుప కడ్డీలు నేడు అనగా 18-10- 2022 నాడు మధ్యాహ్నం 1 గంటకు వేలం నిర్వ హించబడును. ఆసక్తి గల వారు ఈ వేలంలో పాల్గోనవలెను.

ఇట్లు

**Dr. JVR Prasad,**
Cel: 7013787458

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s Shriram city union finance ltd Proddatur branch issues the following notice to the general public. My client intend to grant loan to Sri Reddy Raja S/o S.Subbireddy residing at Fno:,501 singa Enclaves Kadapa dist by mortgage. AS Such if anyone has any claims ,objections charges or mortgages sale agreements, court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 7days from the date of this notice,other wise matter objections will not bind on my client not bind on my client in the ragard

**Property-1**

SHEDULE OF THE PROPERTIES

Kadapa dist Kadapa Rural S.d, Kadapa Muncipal Corporation Limits area,Mamillapalli Village Acconts, SY No:510/1. an extent of Ac 1.10 Cents or 5324 Sq Yards with in the following boundaries EAST : Buggavanka Canal Road, Land, WEST : Land Of bandi Subbarayudu
NORTH : Land In Sy no:511. SOUTH :Land In Sy no:509

**Property-2**

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s Shriram city union finance ltd Proddatur branch issues the following notice to the general public. My client intend to grant loan to S.Sree Rama Chandra S/o Reddy Raja residing at Fn0:,501 singa Enclaves Kadapa dist by mortgage. As such if anyone has any claims ,objections charges or mortgages sale agreements court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 7days from the date of this notice, other wise matter objections will not bind on my client not bind on my client in the ragard.

Kadapa dist Kadapa Rural S.d, Kadapa Muncipal Corporation Limits area,Utukuru Village Acconts, SY No:132/2. an extent of Ac 1.50 Cents and it an extent of Ac 1.45 Cents extent of Ac 0.44 cents Syno:132/2F an extent of Ac 0.14 Cents and it an extent of Ac 0.07 Cents Syno:132/2H an extent of Ac 0.16 cents and in it an extent of Ac 0.08 Cents Syno:132/2G an extent of Ac 0.14 cents and in it an extent of Ac 0.07Cents In all the survey Numbers an Extent of Ac.0.22 Cents or 1064 Sq Yards Bounced On
EAST :Old Canal And after that land Of Kodandarama reddy, WEST : Road
NORTH : Land of Avinash Govindarajan SOUTH : Land of Chimala Sivarama reddy

Yours faithfully.

# భారీ వర్షాలకు కూలనున్న తహసీల్దారు కార్యాలయం

రికార్డు గదిలో కూలిన పైకప్పు ...బెంబేలెత్తిన అధికారులు

తంబళ్లపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త:




తంబళ్లపల్లె తహసీల్దారు కార్యాలయం ఈ మధ్య కురుస్తున్న భారీ వర్షాలకు పైకప్పు పూర్తిగా దెబ్బతిని ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి. కార్యాలయ సిబ్బంది తమ విధులకు హాజరవ్వడానికి బెంబేలెత్తిపోతున్నారు. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రికార్డుల గది నీటి మడుగుగా ఏర్పడి పైకప్పు సైతం కొంత ఊడి పడింది. కార్యాలయం నిర్మించి 40 దశాబ్ధాలు పైబడి అయ్యింది. కార్యాలయంలోని గదులన్నీ నీటి మడుగులుగా మారిపోయి అధికారు లు తమ విధి నిర్వహణఖు లోపలికి వెళ్లడానికి ససేమిరా అంటున్నారు. కార్యా లయంలోని ఆర్ఐ గది, కంప్యూటర్ గది, సర్వేయర్ గది, ఇతర సిబ్బంది గదులతో పాటు మరుగుదొడ్లు సైతం ఏనాడో శిథిలావస్థకు చేరుకున్నాయి. వర్షాకాలంలో కార్యాలయ సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు సైతం లోపలికి వెళ్లడానికి భయాందోళన చెందుతున్నారు. కురుస్తున్న వర్షాలకు రికార్డులు సైతం తడిసి పోవడంతో విధి లేని పరిస్థితుల్లో వాటిపై తార్పాలిన్ పట్టలు, సంచులు కప్పి రక్షించుకుంటున్నారు. ఎన్నిసార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించు కున్న దాఖలాలు లేవు. గత ప్రభుత్వ పాలనలో పలుమార్లు పిర్యాదులు చేసినా మాటలకే పరిమితమైంది. గత ఏడాది సైతం భారీ వర్షాలకు అదే దుస్తితి ఏర్పడ గా అప్పటి తహసీల్దారు భీమేశ్వరరావు విధి లేక అద్దె భవనంలో నిర్వహించాలని చేసిన ప్రయత్నం విఫలవమైంది. అనంతరం తమ కార్యాలయ ఆవరణలో నిర్మించిన సబ్ ట్రెజరీ కార్యాలయం కింది భాగం ఖాళీగా ఉండడంతో నేటి కలెక్టర్‌కు, అప్పటి తహసీల్దారు తాత్కాలికంగా కార్యాలయం నడుపుకోవడానికి అభ్యర్థించారు. అయినా కార్యరూపం దాల్చలేదు. నేటి తహసీల్దారు కళావతి మరోమారు జాయింట్ కలెక్టరకు కార్యాలయం గురించి వివరించి సబ్ ట్రెజరీ కార్యాలయం కింది భాగంలో అనుమతులు కోరింది. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధి కారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తహసీల్దారు కార్యాలయం నిర్వహణ తాత్కాలికంగా సబ్ ట్రెజరీ కార్యాలయం కింది భాగంలో అనుమతి ఇస్తే బాగుంటుందని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోండి

– మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి

తంబళ్లపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని పట్టభద్రులు ఓ బాధ్యతగా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరుగా నమోదు కావాలని మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దారు కళావతి ఎమ్మెల్సీ ఎన్నికపై పట్టభద్రులకు అవగాహన కలిగి ఓటరుగా నమోదు కావాలని ఇందుకు యంత్రాంగం సహకరించాలన్నారు. ఎన్నికల గెజిటెడ్ ఆఫీసర్ల ఎంపీడీవో ఆనంద్ కుమార్, ఎంఈవో త్యాగరాజులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమం, ఎన్నికల నియమావళి, నిర్వహణపై అధికారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ప్రత్యేక ఆహ్వానితుడు చిన్నరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రతిష్టాత్మకమని ప్రజలకు నిజమైన సేవ చేసే నాయకున్ని ఎన్నుకునే ప్రక్రియలో పట్టభద్రులు కీలకంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల డీటీ హరిప్రసాద్ మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమం ఘనంగా జరుగుతోందని త్వరలో రాజకీయ పార్టీల నాయకులతో అవగాహన కార్యక్రమం జరుపుతామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అంతరంగిక కార్యదర్శి మస్తాన్, రాష్ట్ర పద్మశాలి సంఘ డైరెక్టర్ సురేంద్రనాథ్, కార్యదర్శులు, వీఆర్వోలు, అధి కారులు పాల్గొన్నారు.

# జగనన్న పక్కా ఇళ్ల నిర్మాణాలపై నిర్లక్ష్యం తగదు: డిఎల్‌పిఓ

తంబళ్లపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో జగనన్న లేఅవుట్లలో జరుగుతున్న పక్కా ఇళ్ల నిర్మాణాలపై అధికార యంత్రాంగం నిర్లక్ష్యం తగదని డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ లక్ష్మీపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జగనన్న పక్కా ఇళ్ల నిర్మాణాలపై అధికారులతో ఆయన సమీక్షించారు. మండలంలో 2342 పక్కా ఇల్లకు గాను ఇంకా 910 ఇళ్లకు బీబీఎల్ నిర్వహించాలని సూచించారు. ఇంకా 56 ఇళ్లను ఎందుకు పనులు మొదలు పెట్టలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పంచాయతీల వారీగా జగనన్న పక్కా ఇళ్ల నిర్మాణాల పరిస్థితిపై సంబంధిత కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లను అడిగి తెలుసుకున్నారు. పనులను సక్రమంగా చేయాలని అధికారులపై మండిపడ్డారు. రెండు రోజుల వ్యవధిలో ప్రారంభం కానీ ప్రతి ఇంటి లబ్ధిదారులతో మాట్లాడి వెంటనే ఇంటి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలపై ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ చూపి వేగవంతంగా జరిగేలా చూడాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షలో ఎంపీడీవో ఆనంద్ బాబు, హౌసింగ్ ఏఈ సుజాత, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పురోగతికి పథం 'ఓ ప్రగతి రథం' : ఎంఇఓ

తంబళ్లపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో విద్య నభ్యసించే 3, 4, 5 తరగతుల విద్యార్థుల పాలిట పథం కార్యక్రమం ద్వారా వారి పురోగతికి ఓ ప్రగతి రథం కాగలదని ఎంఈవో త్యాగరాజు తెలిపారు. సోమవారం ఎంఆర్సీ కార్యాలయంలో మండలంలోని 3, 4, 5 తరగతుల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు సౌజన్యంతో తరల్ టీటీ ఆఫ్ ద రైట్ లెవెల్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లోని విద్యార్థులకు వారి ఆలోచన విధానం గ్రహించి విద్యలో వెనకబడిన వారి ఆలోచన విధానం గ్రహించి విద్యలో వెనకబడిన విద్యార్థులను మూడు గ్రేడ్లుగా విభజించి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ మూడు విడతలుగా నాలుగు రోజులు చొప్పున శిక్షణ ఇచ్చి అందరూ విద్యార్థులు సమాన స్థాయికి చేరడానికి కృషి చేస్తామన్నారు. ఈ విషయమై ఉపాధ్యాయులకు రీసోర్స్ పర్సన్లు సత్యనారాయణ రావు, సుధాకర్, యూసనుల్లా, సీఆర్పీ సుధాకర్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డీఎల్‌డీవో లక్ష్మీపతి, మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, ఎంపీడీవో ఆనంద్‌కుమార్, రీసోర్స్ పర్సన్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 19, 20న మండల స్థాయి క్రీడల ఎంపికలు

– హైస్కూల్ కమిటీ ఛైర్మన్ సురేంద్ర

తంబళ్లపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల స్థాయి క్రీడలకు ఆసక్తిగల విద్యార్థులు ఎంపికకు హాజరు కావాలని తంబళ్లపల్లె జడ్పీ హైస్కూలు కమిటీ ఛైర్మన్ సురేంద్ర, హెడ్మాస్టర్ ఆంజనేయులు, ఫిజికల్ డైరెక్టర్ వసంత తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 19, 20 తేదీల్లో తంబళ్లపల్లె హైస్కూల్లో ఎంపికలు జరుగతాయన్నారు. అండర్-14,17 విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలు 19న అథ్లెటిక్స్ పోటీల ఎంపికలు 20న జరుగుతాయి. ఎంపికకు హాజరయ్యే బాల బాలికలు అండర్-14 పోటీలకు 1.1.2009, అండర్-17కి 1.1.2006 వయసు సర్టిఫికెట్లు సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ల వద్ద నుంచి తీసుకురావాలని చెప్పారు. మండల స్థాయిలో జరిగే క్రీడా ఎంపికలకు బాల, బాలికలు తమతో పాఠశాల పీఈటీలను వెంట తీసుకుని రావాలని తెలిపారు. ఈ క్రీడా పోటీల ఎంపికలకు అన్ని పాఠశాలల నుంచి బాల బాలికలు క్రీడా స్ఫూర్తితో తరలిరావాలని హెడ్మాస్టర్ ఆంజనేయులు తెలిపారు.

# మా ఇంటి గోడను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

– బాధితులు స్వర్ణలత, దొరబోయిన దివాకర్

కడప కార్పొరేషన్, అక్టోబరు 17, ప్రభాతవార్త:



మా ఇంటి గోడను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు స్వర్ణలత, ఆమె సోదరుడు దివాకర్ తెలిపారు. సోమవారం పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కడప నగరంలోని మరియాపురం ఇంటి నెంబరు 11/81లో గత 70 సంవత్సరాలుగా మా తండ్రి అయిన దొరబోయిన ప్రకాశం నివాసం ఉండే వారన్నారు. మేము 40 సంవత్సరాలుగా ఆ ఇంట్లోనే ఉన్నట్లు తెలిపారు. మా ఇంటి పక్కనే నివాసం ఉంటున్న వారు తన పాత ఇళ్ల తొలగించి నూతనంగా ఇళ్ల నిర్మించే క్రమంలో అక్రమంగా మా స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ విషయమై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు కూడా చేసినట్లు చెప్పారు. ఎవరూ లేని సమయంలో సర్వే రిపోర్టు లేకుండా మా ఇంటి గోడను అన్యాయంగా కూల్చారని బాధను వ్యక్తం చేశారు. మా ఇంటి కాంపౌండ్ వాల్‌తో పాటు స్నానాల గది, మరుగుదొడ్డి, మరో రూమును జేసీబీతో కూల్చివేశారని కన్నీటి పర్యంత మయ్యారు. అన్యాయంగా కూల్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసఉకోవాలని అధికారులను కోరారు.

# శ్రీకృష్ణ దేవరాయల పాలన నేటి పాలకులకు మార్గదర్శకం

– మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర ఛైర్మన్ ఆరీఫుల్లా

కడప కార్పొరేషన్, అక్టోబరు 17, ప్రభాతవార్త:



శ్రీకృష్ణ దేవరాయల సుపరిపాలన దక్షత నేటి పాలకులకు మార్గదర్శకమని, ప్రతి పాలకుడు రాయలు నిర్దేశించిన మార్గంలో పయనిస్తే దేశం వసుదైక కుటుంబంలా వర్ధిల్లుతుందని మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర ఛైర్మన్ ఆరీఫుల్లా పేర్కొన్నారు. సోమవారం 28వ డివిజన్‌లోని హబీబుల్లావీధిలోని కార్యాలయం లో శ్రీకృష్ణ దేవరాయలు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికుల వెంకటేష్, సుబ్బనరసయ్య, షామీర్, ఖాదర్‌బాషా, మూర్తి పాల్గొన్నారు.

# దేశం పార్టీ అభ్యున్నతి కార్యకర్తలకు అండ

– దేశం పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి మూర్తి

కడప లీగల్, అక్టోబరు 17, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి అలాగే తెదేపాలో ఉన్న నాయకులకు, కార్య కర్తలకు ద్వితీయ శ్రేణి దేశం పార్టీ నేతలకు అండగా ఉంటూ తెదేపా అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తానని తెదేపా రాష్ట్ర న్యాయవిభాగ కమిటీ ప్రధాన కార్యదర్శి సీనియర్ క్రిమినల్ న్యాయవాది జీఎస్‌మూర్తి అన్నారు. తెదేపా రాష్ట్ర కార్యా లయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన లీగల్ సెల్ ప్రమాణ స్వీకారోత్సవం లో సీనియర్ క్రిమినల్ న్యాయవాది మూర్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సోమవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెదేపా జాతీయ అధ్యక్షుడు మాజీ సీఎం చంద్ర బాబునాయుడు తనపై ఎంతో విశ్వాసంతో, నమ్మకంతో దేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు న్యాయపరంగా వస్తున్న సమస్యలను పరిష్కరించగలడన్న నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవిని ఇవ్వడం జరిగిందన్నారు. తెదేపా న్యాయవిభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవి ఇవ్వడంపై తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు, తనకు పదవి రావడానికి కృషి చేసిన తెదేపా ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంపిడివో కార్యాలయంలో దశరా ఉత్సవాలు

పెద్దమండ్యం అక్టోబర్ 17 ప్రభాతవార్త



ధశరాఉత్సవాల్లో భాగంగా సోమవారం ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి పూర్ణచంద్రికా రమేష్, జడ్పీటీసి పీరమ్మల ఆధ్వర్యంలో ఘనంగా దశరాపండుగ ఉత్సవాలను నిర్వహించారు. అష్ట ఐశ్వర్యాల లక్ష్మి, సరస్వతీ దేవతలకునైవేద్యం సమర్పించి అర్చకులు మణికంఠస్వామి వేదమంత్రాలతో పూజాకార్యక్రమంను ప్రత్యేకంగా పూజలు నిర్వహించి ప్రసాదాలను పంచిపెట్టారు. కలకాలం భగవంతుని కృపతో ఆయురారోగ్యాలతో పిల్లపాపలతో సుఖంగా సంతోషంగా అష్టఐస్వర్యాలతో తులతూగుతూ సకాలంలో వర్షాలు పడి పంటలు బాగాపండి రైతులు సుఖంగా సంతోషంగా వర్ధిల్లాని కోరుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడివో వెంకటేశ్వర్‌రావ్, ఈవోఆర్డీ జనార్ధన, కార్యదర్శి జగన్, సచివాలయ ఉద్యోగులు, సర్పంచ్‌బాషా, కంటివిశ్వనాధ, కేశవ, కోఆప్షన్ ఖాదర్‌వల్లి, మండల సీనియర్ అసిస్టెంట నాగేంద్ర వరప్రసాద్‌బాబు, జూనియర్ అసిస్టెంట్‌సమీఉల్లా టైపిస్ట్ చంద్ర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి చదవడం, వ్రాయడం రావాలి : ఎంఈవో

పెద్దమండ్యం అక్టోబర్ 17 ప్రభాతవార్త



పాఠశాలల్లో ప్రతి విద్యార్థి చదవడం వ్రాయడం వస్తేనే చదువులో రాణించ గలడని ఎంఈవో మనోహర్ అన్నారు. సోమవారం మండలంలోని ఉపాధ్యాయులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. నాలుగురోజులపాటు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు రాయడం, చదవడం గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేస్తూ వాటిని నిజజీవితంలో అన్వ యించి ఉపయోగపడేలా సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా విద్యార్థులను తీర్చి దిద్దడమే టిఎఆర్ఎల్ శిక్షణా లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో అబ్జర్వర్ రామ క్రిష్ణా, రీసోర్స్ పర్సన్ చంద్రాచారి, గురునాధరెడ్డి, సూర్యకుళ్ళాయప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఓటర్లుగా నమోదు చేసుకోండి

పెద్దమండ్యం అక్టోబర్ 17 ప్రభాతవార్త

డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటుహక్కును వినియోగించు కోవాలని తాసీల్దార్ నిర్మలాదేవి అన్నారు.సోమవారం మండల స్థాయి అధికారులతో కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు రానుండడంతో డిగ్రీపొందిన విద్యార్థులు ఓటుహక్కుకు ఆన్‌లైన్‌లో సమోదు చేసుకోవాలని సూచించారు. అందుకుకావల్సిన అప్లికేషన్‌లు అందు బాటులో ఉండాయని వాటిని వినియోగించుకోవాలని సూచించారు.ఏదైనా గ్రాజ్యు యోషన్ పాస్ అయి ఉండాలన్నారు. ఈ విషయాలను గ్రామంలోని విద్యార్థులకు తెలియ పరచి ఓటు హక్కుఉను కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపి డివో వెంకటేశ్వర్లు, ఎంపిపి పూర్ణచంద్రిక, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో క్రికెట్ టోర్నమెంటు పోటీలు ప్రారంభం

మదనపల్లె, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని ఆదిత్య ఇంజనీ రింగ్ కళాశాలలో సోమవారం జేఎన్‌టియు క్రికెట్ సెలక్షన్ ట్రైల్స్, క్రికెట్ పోటీలు నిర్వహించారు. రెండు రోజులు పాటు క్రికెట్ పోటీలు కళాశాలలో జరగనున్నట్లు డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. ఈ పోటీలు జేఎన్‌టియు స్పోర్ట్స్ సెక్రటరీ, కౌన్సిల్ డి.జోగిరెడ్డి పర్యవేక్షణలో జరగనున్నట్లు తెలిపారు. పోటీల్లో జేఎన్‌టియు అనుసంధానమైన అన్ని కళాశాలలో ఆటగాళ్ళు సెలక్షన్ పోటీల్లో పాల్గొనడానికి విచ్చేశారన్నారు. ఈ సెలక్టు అయిన 16మంది ఆటగాళ్ళు సౌత్‌ఇండియా సెంటర్ టోర్నమెంటులో పాల్గొనే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్, పిడిఒ, ఓడిఎస్‌లు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఐటీలో ఇన్నోవేషన్‌డే

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 17, ప్రభాతవార్త:




సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినాన్ని పురస్కరించుకొని ఇండోనేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి మాట్లాడుతూ యువత సాంకేతిక రంగంలో కొత్త కొత్త విషయాలు గురించి తెలుసుకుంటూ సృజనాత్మక శక్తిని పెంపొందించుకోవాలని కోరారు. సైబర్ సెక్యూరిటీ ఛాలెంజ్ అండ్ ఆఫర్చు విటీస్ అనే అంశం మీద జి.శ్రీనివాస్ విద్యార్థులకు వివరిస్తూ ప్రతి రోజు గవర్నమెంటు వెబ్‌సైట్‌ల మీద సైబర్ వార్ జరుగుతోందని మనం అనేక సార్లు తెలుసుకొనే ఉంటామని, యువత సైబర్‌వార్‌ను నివారించడానికి సైబర్ సెక్యూ రిటీ సర్టిఫికెట్ పొందడం వల్ల మంచి ఉద్యోగాలు పొందవచ్చన్నారు. మరియు క్లోడ్ కంప్యూటింగ్ అనే అంశం మీద విద్యార్థులకు వివరిస్తూ క్లోడ్ ఉపయోగించు కోవడం వలన మనకు సంబంధించిన వ్యక్తిగత డేటాను భద్రపరచుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్లను సాయిశ్రీనివాస్ వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి, హెచ్‌ఓడీలు పాల్గొన్నారు. ఛైర్మన్ బసిరెడ్డి, రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వవీర కల్యాణ్‌రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి గెస్ట్ లెక్చరర్ శ్రద్ధగా అవగాహన చేసుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు.

# చైతన్యానికి మూలం గురువులు

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 17, ప్రభాతవార్త:



సమాజ మార్పు, చైతన్యానికి మూ లం గురువులని కడప మండలంలో జరుగుతున్న టీఎఆర్ఎల్(టీచింగ్ అట్ ది రైట్ లెవెల్) 4 రోజు ల శిక్షణ కార్య క్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి చెప్పలి దేవరాజులు తెలిపారు. సోమవారం కడప నగరంలోని సీఎస్ఐ పాఠశాలలో గల డీసీఈబీ హాలులో జరిగిన కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యతో పాటు వినయ, విధేయతలను నైతిక విలువలను పెంపొందించే దిశగా బోధన సాగించాలన్నారు. చదువుతో పాటు ఆటలు, పాటలు, మాటలు విద్యార్థికి నేర్పిం చినప్పుడే సర్వతో ముఖాభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. జమాజం హితం కోరే విధంగా విద్యాభ్యాసం జరగాలని, అందుకు ఉపాధ్యాయులే ప్రాధాన్యమని సూచించారు. అంతనం రీసోర్స్ పర్సన్లు టీఎఆర్ఎల్ గురించి ఉపాధ్యాయులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ, సీనియర్ రీసోర్స్ పర్సన్ శివారెడ్డి, రీసోర్స్ పర్సన్లు బాలానాయుడు, సాహెబ్ జాన్, కాంతావలి, నాగమణి, కుమారి, హాజీరాబాను, ఉపాధ్యాయులు, కడప మండల సీఆర్‌పీలు పాల్గొన్నారు.

# కాస్మోటిక్, మెస్ ఛార్జీలు విడుదల చేయాలి

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 17, ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్ విద్యార్థులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ ఛార్జీలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాయలసీమ విద్యార్థి యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్య దర్శి శంకర్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగునంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ పని చేయకుండా ఇవ్వాల్సిన ఛార్జీలను సకాలంలో ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టడం బాధాకరమన్నారు. ఎస్సీ హాస్టళ్లకు సంబంధించి 5 నెలలుగా మెస్ బిల్లు లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా పెండింగ్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాయలసీమ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో నగర నాయకులు శివ, అజయ్, శివ నాయక్ పాల్గొన్నారు.

# యువతకు ఉపాదే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

మదనపల్లె, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పెద్దపీట వేసిం దని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. సోమవారం జిఎంఆర్ పాల్‌టెక్నికల్ కళాశాలలో స్కిల్స్ హబ్స్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో స్కిల్‌హబ్స్ ఏర్పాటు చేసే కార్యక్రమంలో భాగంగా మొదటివిడతలో 66స్కిల్స్ హబ్స్‌ను ప్రారంభిస్తున్నా రన్నారు. ఇందులో భాగంగానే మదనపల్లె నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతీ, యువకుల కోసం జిఎంఆర్ పాల్‌టెక్నికల్ కళాశాలలో జూనియర్ సాఫ్ట్‌వేర్ కోర్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యువకులు ఈ కోర్సుల్లో నైపుణ్యాన్ని సంపాదించి ఉద్యోగ అవకాశాలు కల్పించుకోవాలన్నారు.కార్యక్రమంలో జిల్లా మేనేజర్ హరిక్రిష్ణ, కౌన్సిలర్లు, నైపుణ్యాభివృద్ధి అదనపు మేనేజర్ హరీఫ్ పాల్గొన్నారు.

# జనసేన పార్టీపై వివక్ష తగదు

రామసముద్రం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :

జనసేన పార్టీపై వివక్ష తగదని మండల జనసేన పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు విశ్వనాథ్‌లు తెలిపారు. వీరు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జనవాణి కార్యక్రమానికి విశాఖపట్టణం విచ్చేసిన పవన్‌కళ్యాణ్‌ను నిర్బంధించడాన్ని జనసేన నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. అరచేతిని అడ్డంపెట్టి సూర్యన్ని అక్రమ కేసులు పెట్టి జనసైనికులను ఆపలేరన్నారు. 2024లో జనసేన గెలుపును ఎవరు ఆపలేరన్నారు. ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు లక్ష్మీపతి, రామసముద్రం మండల జనసైనికులు పాల్గొన్నారు.

# అన్ని ప్రాంతాల అభివృద్ధికి సంపూర్ణ మద్దతు

ప్రొద్దుటూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త



రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి తన సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో ఒకే చోట అభివృద్ధి ఇతర ప్రాంతాలను నిర్లక్ష్యం చేసిన యుద్ధంలో ప్రాంతీయ అసమానతలు ఏర్పడ్డాయన్నారు. గతంలో జరిగిన విధంగా ఏపీలో జరగకూడదన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని ప్రాంతాల ధ్యేయంగా నిర్ణయం తీసుకోవడం సంతోష కరమన్నారు. విశాఖపట్నం పరిపాలన రాజధానిగా కర్నూలు న్యాయ రాజధానిగా అమరావతి శాసన రాజధానిగా ఉండాల్సిందేనన్నారు.

# నేడు 33వ డివిజన్‌లో గడప గడపకు ప్రభుత్వం

కడప ఏడురోడ్లు, అక్టోబరు 17, ప్రభాతవార్త:



33వ డివిజన్‌లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మట్టి పెద్దపులి వీధి, ట్రంక్ రోడ్డు వద్ద నుంచి ప్రారంభమవుతుందని, బెల్లం మండి, హబీబుల్లా వీధి, శివలింగం బీడీ కంపెనీ వరకు సాగుతుందని కార్పొరేటర్ గౌస్‌బాషా(చాక్లెట్) అన్నారు. తన కార్యాలయంలో సోమవారం ప్రభాతవార్తతో మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూ టీ సీఎం అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభి మానులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# వికసిత ఫౌండేషన్‌కు ఉత్తమ సేవా పురస్కార్‌అవార్డు ప్రదానం

ప్రొద్దుటూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన వికసిత ఫౌండేషన్ నిస్వార్థ సేవలను గుర్తించి హాస్య నటుడు గౌతమ్ రాజు కడప జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థల కన్వీనర్ చిత్తా రవిప్రకాశ్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు అంబటి కృష్ణారెడ్డి చేతుల మీదుగా సోమవారం వికసిత ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు శూలం శివప్రసాద్ కు ఘనంగా సత్కరించి ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు ప్రదానం చేశారు. ఎర్రగుంట్ల మండలం తిప్పనూరు గ్రామానికి చెందిన ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమ ద్వితీయ వార్షికోత్సవము సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శూలం శివప్రసాద్ మాట్లాడుతూ వికసిత ఫౌండేషన్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలకు స్పందించి అవార్డు ప్రధానం చేసిన ఎద్దుల పెద్ద శేషమ్మ ఆశ్రమ నిర్వాహకుడు నాగేంద్రకు ధన్యవాదాలు.తెలిపారు. అలాగే అవార్డు రావడానికి కారకులైన సంస్థలోని ప్రతి సభ్యుడికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థకు అవార్డు ప్రదానం

ప్రొద్దుటూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ స్వార్థ సేవలను గుర్తించి హాస్యనటుడు గౌతమ్ రాజు కడప జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థల కన్వీనర్ చిత్తా రవిప్రకాశ్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు అంబటి కృష్ణారెడ్డి చేతుల మీదుగా సోమవారం అవార్డు ప్రధానం చేశారు. ఎర్రగుంట్ల మండలం తిప్పనూరు గ్రామానికి చెందిన ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమ ద్వితీయ వార్షికోత్సవము సందర్భంగా అను కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా చేస్తున్న కార్యక్రమాలకు స్పందించి అవార్డు ప్రధానం చేసిన ఎద్దుల పెద్ద శేషమ్మ ఆశ్రమ నిర్వాహకుడు నాగేంద్రకు ధన్యవాదాలు.తెలిపారు. అవార్డు రావడానికి కారకులైన సంస్థలోని ప్రతి సభ్యుడికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థలోని సభ్యులు బండి లక్ష్మీదేవి, అమరావతి శ్రీకాంత్, సాయి, రాజా శెట్టి, రాచయ్య, గంగన్న, కోనేటి ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం 28వ వార్డు రామేశ్వరం బైపాస్ సమీపంలో 39 లక్షలతో కాలువలు సిసి రోడ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే రాజమల్లు శివప్రసాద్ రెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు తో కలిసి సోమవారం భూమి పూజ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ తన రాజకీయ ఎదుగుదలకు కారణమైన తన సొంత గ్రామం రామేశ్వరంలో 15 ఏళ్ల క్రితం స్మశానం ఉన్న స్థలం లో రామేశ్వరం చెందిన పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు. అదే స్థలంలో వారికి ఇంటి నిర్మాణాలకు దోహదపడుతూ మౌలిక వసతులు కల్పించామన్నారు. నేడు సిమెంట్ రోడ్లు కాలువలు నిర్మాణానికి 40 లక్షల రూపాయలు మంజూరు చేశామన్నారు. అక్షరమే పనులు ప్రారంభించి రోహిత్ శక్తీ వచ్చిన సిమెంట్ రోడ్డు కాలువలు నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య మున్సిపల్ వైస్ చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి కౌన్సిలర్ పాతకోట ముని వంశీధర్ రెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తక్షణమే చెత్త పన్ను వసూలును ఆపాలి

డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు

కడప ఏడురోడ్లు, అక్టోబరు 17, ప్రభాతవార్త:



నగర ప్రజలకు భారంగా మారిన చెత్త పన్ను వసూలును రద్దు చేస్తూ కౌన్సిల్ తీర్మాణం చేయాలని డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు డిమాం డ్ చేశారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయం లో ఎదుట డీవైఎఫ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరంలో చెత్త పన్ను సమస్య చాలా తీవ్రంగా ఉందని, డివిజన్ల పరిధిలో ప్రజానీకాన్ని అధికార యంత్రాంగం బెదిరింపులకు పాల్పడడం సరికాదన్నారు. నగరంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు బెదిరింపులకు పాల్పడుతున్నారని తక్షణమే బెదిరింపులు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శులు రామ మోహన్, బి.మనోహర్, చెత్త పోరాట కమిటీ కన్వీనర్ చంద్రారెడ్డి, వెంకట సుబ్బయ్య, టీడీపీ నగర నాయకులు కొండ సుబ్బయ్య, బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మణి కుమార్, యువజన అధ్యక్షుడు యూసుఫ్, డీవైఎఫ్ఐ నగర అధ్యక్షుడు షాకీర్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పవన్ కల్యాణ్, ఐద్వా నగర అధ్యక్షురాలు వసంత కుమారి, రమణమ్మ, లక్ష్మీదేవి, ఆటో నాయకులు మహబూబ్ తార, క్షౌరవృత్తి దారుల సంఘం అధ్యక్షుడు బి. శ్రీను, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల కృష్ణయ్య, డీవైఎఫ్ఐ నాయ కులు శివ, పవన్, వినోద్, అహ్మద్, ముక్తియార్, అరవింద్, హరిష్, సాయి పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

– ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త:



కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలను అప్ర మత్తంగా ఉండేలా చూడాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సిద్దయ్య ఆధ్వర్యంలో నూతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఎన్నిక సందర్భంగా లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్‌సీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి చొరవతో కోనంపేట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఎంపీపీ సుదర్శన్‌రెడ్డితో పా టు మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, సర్పంచ్‌లు వెంకట నారాయణరెడ్డి, గడ్డం కల్యాణి, వెంకట రమణ, ఎంపీటీసీలు లక్ష్మీ నారాయణ, శంకర నాయుడు, జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ ప్రసాద్‌రెడ్డిలను వైద్య సిబ్బంది పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రిజ్వాన్ బేగ్, సి.హెచ్.ఓ. రవీంద్రబాబు, సర్పంచులు రాజారెడ్డి, రాజబాబు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు శంకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి, లాలు యాదవ్, రామయ్య, రవి, ఆచారి, రాఘవ, నాగముని, పురుషోత్తం, సుబ్బరాజు, సూర్యనారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు, సురేంద్ర, గంగిరెడ్డి, శివమల్లప్ప నాయుడు, మల్లీ, నరసింహారెడ్డి, వెంకటరామిరెడ్డి, కార్తీక్, రమేష్, స్టాఫ్‌నర్స్ సతీష్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి మద్దతు పలకండి..

కడప ఏడురోడ్లు, అక్టోబరు 17, ప్రభాతవార్త:



రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర ఏపీలోని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో సాగనున్నదని ప్రజలు రాహుల్ గాంధీకి మద్దతు పలకాలని ఎమ్మిగనూరు యాత్ర ఇన్‌ఛార్జి కాంగ్రె స్ సీనియర్ నాయకులు షేక్ నజీర్ అహ్మద్ ఎమ్మిగనూరు ప్రజలకు సోమవారం వివరించి కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మసనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అక్రం, ప్రధాన కార్యదర్శి ఆరీఫ్, నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

## చరిత్రలో మరపురాని చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు

**బ్రహ్మంగారి మఠం, అక్టోబరు 17 ప్రభాతవార్త :**



చరిత్రలో మరపురాని చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు అని బలిజ సత్రం అధ్యక్షులు శ్రీరాములు, రచయిత బొల్లు రామ్మోహన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక బలిజ కాపు తెలగ అన్నదాన సత్రంలో శ్రీకృష్ణ దేవరాయలు 493వ వర్ధంతి సందర్భంగా బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయల చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రచయిత బొల్లు రామ్మోహన్ మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అని చెప్పిన గొప్ప తెలుగు భాష అభిమాని శ్రీ కృష్ణ దేవరాయలు అన్నారు. తిరుమల వెంకటనాధుడు, ప్రియ భక్తుడు ఆలయాలు నిర్మించి వాటిని సంరక్షించిన యోధుడు, ఆలయాలకు ముందు రాయగోపుర నిర్మాణం ప్రారంభించిన మహనీయుడు, రైతు శ్రేయస్సు కోసం అనేక చెరువులు నిర్మాణాలు చేపట్టిన రైతు బాంధువుడు, స్వయంగా కావ్యాలు రచించిన మహా రచయిత, మహా కవి శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో బలిజ అన్నదాన సత్రం అధ్యక్షులు శ్రీరాములు, కార్యదర్శి సిద్దయ్య, ఉపాధ్యక్షులు గురయ్య, సుబ్బరాయుడు, యం.సి.ఏ.వెంకటేశ్వర్లు, కోశాధికారి రాముడు, సింగరాయగారి రామ్మోహన్, రచయిత బొల్లు రామ్మోహన్, విద్యార్థులు, శ్రీకృష్ణ దేవరాయల అభిమానులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతిఒక్క రైతును ఆదుకుంటాం

**– ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి**

**జమ్మలమడుగు, అక్టోబరు 17, ప్రభాతవార్త:**

మైలవరం మండలం తొర్రివేముల గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన మిర్చి మరియు పత్తి పంటలను సాగు చేసిన రైతులను వ్యవసాయాధికారులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పరిశీలించారు. అలాగే రైతులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా న్యాయం చేస్తామన్నారు. అధికారులు పంట నష్టం ఏ మేరకు జరిగిందో అంచనా వేసి ప్రభుత్వానికి త్వరగా నివేదికలు పంపాలని ఆదేశించారు. దీని ప్రకారం రైతులకు ఏ విధంగా న్యాయం చేయాలో ప్రభుత్వ ఆ విధంగా న్యాయం చేస్తుందన్నారు. రైతులు ఎవరూ అధైర్యపడొద్దని వారికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ రమణారెడ్డి, మైలవరం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో స్టాండ్ వద్ద ప్రజలకు అసౌకర్యంగా ఉన్న చెత్త కుండీని మార్చాలి

**జమ్మలమడుగు, అక్టోబరు 17, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు పట్టణంలోని తాడిపత్రి రోడ్డులోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్‌లో ప్రజలకు అసౌకర్యంగా ఉన్న చెత్త కుండీని మరొక చోటికి మార్చాలని ఆటో వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) పట్టణ కార్యదర్శి దాసరి విజయ్ తెలిపారు. సోమవారం జమ్మలమడుగు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ నిత్యం ప్రజలు రద్దీ ప్రాంతంలో ఉండే ఆటో స్టాండ్‌లో చెత్త కుండీ ఉండడం వలన పట్టణంలోని అందరూ వ్యర్థాలు వేయడంతో దుర్వాసన విపరీతంగా రావడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా చెత్తకుండీని మరొక చోటికి మార్చాలని కోరుతున్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని చెత్తా చెదారం ఇష్టానుసారంగా వేయకుండా సంబంధిత వ్యాపారస్థులతో మాట్లాడతామని తెలపడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు డేవిడ్ రాజ్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు దస్తగిరి, ఓబులేసు, బాసా, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్, ప్రెస్, డాక్టర్ ఇతర శాఖల పేరిట నకిలీ స్టిక్కర్లు

**వాహనాలపై 18 నుంచి 25 వరకు స్పెషల్ డ్రైవ్**

**– జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**



**కడప క్రైం, అక్టోబరు 17, ప్రభాతవార్త:**

జిల్లాలో నకిలీ స్టిక్కర్లు అతికించుకొని తిరిగితే అలాంటి వాహనాలు సీజ్ చేస్తామని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. ఈనెల 18 నుంచి 25 వరకు నకిలీ స్టిక్కర్లు అతికించుకొని తిరిగే వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వమిస్తామన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కాలంలో వాహనాల మీద నకిలీ స్టిక్కర్లను అతికించి తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పోలీసు, ప్రెస్, డాక్టర్ ఇతర ప్రభుత్వ శాఖల పేరుతో వివిధ రకాల స్టిక్కర్లు అంటించుకొని తిరుగుతున్నట్లు తెలిసిందన్నారు. ఎలాంటి స్టిక్కర్ ఉన్నా పోలీసు అధికారుల తనిఖీల్లో నకిలీ అని తేలితే ఆ వాహనాన్ని సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## డీసీసీబీ సేవలు వినియోగించుకోవాలి

**దువ్వూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త:**



రైతులకు, ప్రజలకు కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలోని దువ్వూరు బ్రాంచి ఖాతాదారులు ప్రతి ఒక్కరూ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని డీసీసీబీ మాజీ ఛైర్మన్ ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం బ్యాంక్ ఆవరణలో ఖాతాదారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు రైతులకు అందిస్తున్న వివిధ రకాల రుణాల గురించి వివరించారు. రైతులు వినియోగించుకోవాలన్నారు. సకాలంలో పంట రుణాలు రెన్యూవల్ చేయించుకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు అందుతాయన్నారు. బ్యాంకు మేనేజరు వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ మిగతా బ్యాంకుల కంటే డిపాజిట్లపై అధిక వడ్డీ సహకార బ్యాంకు ఇస్తోందన్నారు. 444 రోజులకు 6.9 శాతం వడ్డీ, 666 రోజులకు 7.10 శాతం వడ్డీ చెల్లిస్తామన్నారు. బంగారు రుణాలపై తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఒక వ్యక్తికి రూ.40లక్షల మేరకు తక్కువ ప్రాససింగ్ ఫీజుతో రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. వీటిని వినియోగించుకొని బ్యాంకుతో పాటు రైతులు కూడా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజరు రవీంద్రారెడ్డి, డీఈవో రమణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వేంపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త :**



విషజ్వరాలైన మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక రెండో వార్డులో ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులపై అవగాహన కోసం కరపత్రాలు పంపిణీ చేశారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతిఒక్కరు దోమకాటుకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. అలాగే దోమతెరలు ఉపయోగించాలని తెలిపారు. జ్వరం వచ్చినట్లు ఉంటే వెంటనే రక్తపరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలని తెలిపారు. డెంగ్యూ వంటి లక్షణాలు కనిపిస్తే పులివెందుల ప్రాంతీయ ఆసుపత్రిలో రక్తపరీక్షలు చేయించుకోవాలని, వ్యాధి నిర్ధారణ అనంతరం తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు తమ పరిసరాలతో పాటు ఇంటి ఆవరణలో ఎప్పటికప్పుడు శుభ్రత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది భాస్కర్, లక్ష్మిదేవి, రాణి, పాల్గొన్నారు.

## చెట్లు మానవ ప్రగతికి సోపానాలు

**బద్వేలు అర్బన్, అక్టోబరు 17 ప్రభాతవార్త :**



చెట్లు మానవ ప్రగతికి సోపానాలు అని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డా॥ మీనాక్షి రెడ్డి అన్నారు. పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సమక్షంలో సోమవారం కన్యకా పరమేశ్వరీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ చెట్లు మానవ ప్రగతికి సోపానాలు అని, చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి చెట్లు నాటే కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, విశ్రాంత ఉద్యోగులందరూ తమ వంతు వాటి సంరక్షణ, పోషణ చూసుకోవడం జరుగుతుందన్నారు. దాదాపు 30 చెట్లను పాఠశాలలో నాటి వాటి పోషణ బాధ్యత కూడా భరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, అసోసియేషన్ ప్రెసిడెంట్ పుల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ రాఘవరెడ్డి, ఆర్గనైజేషన్ కార్యదర్శి పిచ్చయ్య, వైస్ ప్రెసిడెంట్ యల్లారెడ్డి, అనంతరావు, నరసరాజు, గురుస్వామి, లక్ష్మిరెడ్డి, గౌరవ సలహాదారులు గురుమూర్తి, వెంకటసుబ్బా రెడ్డి, సలహాదారులు పుల్లంరాజు, శ్రీరాములు, ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారతదేశాన్ని పాలించిన చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు

**బద్వేలు అర్బన్, అక్టోబరు 17 ప్రభాతవార్త :**



దక్షిణ భారత దేశాన్ని పాలించిన ఏకైక చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నానబాల వెంకటేశ్వర్లు అన్నారు. శ్రీకృష్ణ దేవరాయలు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1509 నుండి 1529 వరకు విజయ నగర సామ్రాజ్యాన్ని ఏలిన ఏకైక చక్రవర్తి దేవరాయలు అని, రాయలు కాలంలో విజయ నగర సామ్రాజ్యం అత్యున్నత స్థితికి చేరుకుందని, రాయల సీమలో ఆయన పరిపాలనలో వజ్రాలు రాసులుగా పోసి అమ్మేవారని, దక్షిణ భారతదేశంలో అనేక పెద్ద పెద్ద చెరువులు నిర్మించి ప్రజలను కన్నబిడ్డలుగా చూసుకున్నారన్నారు. సాహిత్యంలో ఆంధ్ర భోజుడుగా కీర్తి గడించారన్నారు. కన్నడలో రమారమణగా కీర్తింపబడి, ముస్లిం రాజులు సైతం దేవరాయలు కీర్తిన చాటిన ఘనత దక్కిందని, గోపురాలను, ఆవులను తుదముట్టిస్తుంటే వారి నుండి రాజ్యాలను జయించి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన ఏకైక చక్రవర్తి అని, ఆయన పరిపాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. ఇన్ని సంవత్సరాలైనా ఆయనను మనం స్మరించుకుంటున్నామన్నారు. ఆమక్తమాల్యద గ్రంధాన్ని రచించి అన్ని రంగాలను సమంగా చూసి పరిపాలించారని, ఇప్పటి రాజకీయ నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకొని పరిపాలించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, ఖాజావలి, సురేంద్ర, చిన్న, వెంగయ్య, రమణ, ఆదినారాయణ, నరేష్, రమణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**– తహసీల్దార్ పీర్‌మున్నీ**

**ఓబులవారిపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలంలో ఉన్న రైతులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దార్ పీర్‌మున్నీ అన్నారు. సోమవారం ఓబులవారిపల్లె మండలం మంగళంపల్లె దళితవాడకు చెందిన దళితులకు చెందిన భూ సమస్య రావడంతో సోమవారం తహసీల్దారు కార్యాలయానికి గ్రామస్థులు వారి సమస్యలు పరిష్కరించేందుకు ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన రైతులనుద్దేశించి మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలకు స్వస్తి పలికి గ్రామస్థులందరూ ఒకరికొకరు సహకరించుకొని భూమి లేని నిరుపేదలకు, అర్హులకు భూమి కావాలని తెలిపితే అర్హులైన ప్రతి ఒక్కరికి ఒకటిన్నర ఎకరా ఎమ్మెల్యేతో మాట్లాడి భూ పంపిణీకి కృషి చేస్తామన్నారు. అంత వరకు గ్రామంలో ప్రజలు సంయమనం పాటించి ఎటువంటి గొడవలకు దిగకుండా ఉండాలన్నారు. గ్రామంలో ఎవరైనా రెచ్చగొట్టినా, గొడవలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో ఉన్న భూ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపి అధికారుల ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం గ్రీవెన్స్‌డే (స్పందన)లో వచ్చిన వినతులు స్వీకరించి ఆయా పంచాయతీలకు బదలాయించి సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చేపట్టాలని తహసీల్దారు సూచించారు. ఈ కార్యక్రమంలోసీనియర్ అసిస్టెంట్ రామమోహన్, ఆర్ఐలు సదానంద, రామ్మోహన్, వీఆర్వోలు, వైసీపీ నాయకులు గిరిబాబునాయుడు, నూకా వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

**పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**



**బద్వేలు, అక్టోబరు 17 ప్రభాతవార్త :**

పట్టణంలోని ఆంజనేయ నగర్‌కు చెందిన ముచ్చర్ల శ్రీనివాసులు అనే వ్యక్తి కన్పించకుండా పోయినట్లు శ్రీనివాసులు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. వివరాలలోకి వెళితే శ్రీనివాసులు సుమారు 2 సంవత్సరాల నుండి బద్వేలు పట్టణంలోని వినాయక నగర్‌లో కేతన టెక్స్‌టైల్స్ పేరుతో బట్టల షాపు నడిపేవాడు. ప్రతి రోజూ ఉదయం 9 గంటలకు షాపుకు వెళ్ళి మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చి తిరిగి షాపుకు వెళ్ళి రాత్రి 9-30 గంటల లోపల ఇంటికి చేరుకునేవాడని, అయితే గత వారం రోజుల నుండి ఏదో ఆందోళనగా ఉంటూ సోమవారం మధ్యాహ్నం నుండి కన్పించకుండా పోయాడని శ్రీనివాసులు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు విచారణ చేపట్టగా సిద్దమ్మ పేరంటాలు వద్ద మొబైల్ ఫోన్, ద్విచక్ర వాహనాన్ని గుర్తించడం జరిగిందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని వారు పేర్కొన్నారు.

## వేగం కన్నా.. ప్రాణం మిన్న

**– వాహనం నడిపే వారు జాగ్రత్తలు పాటించాలి : ఎస్సై**

**ఓబులవారిపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త:**



వేగం కన్నా ప్రాణం ఎంతో గొప్పదని వాహనాలు నడిపే ఆటో డ్రైవర్లు, జీపు డ్రైవర్లు ఎవరైనా తగిన జాగ్రత్తలు పాటించి అతివేగం ప్రమాదకరమని గ్రహించినప్పుడు ప్రమాదాలు అదుపు చేయవచ్చని ఓబులవారిపల్లె ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్నఓరంపాడు క్రాస్ రోడ్డులో వాహన డ్రైవర్లతో ఆయన సమావేశమై ప్రమాదాలు అరికట్టేందుకు తగిన జాగ్రత్తలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా వాహన డ్రైవర్లు ఎవరైనా వాహనాలు నడిపే వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆయన అన్నారు. ఒక్కరు చేసే తప్పుకు కుటుంబాల అమాయకులు మృత్యువాత పడి మృతి చెందిన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యువకులు తగిన జాగ్రత్తలు పాటించి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని ప్రతి ఒక్కరూ వారి వాహనానికి చెందిన రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని లేదంటే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విగ్రహ ఆవిష్కరణను జయప్రదం చేయండి

**గాలివీడు.అక్టోబర్ 17 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 20న చేపట్టనున్న దివంగత మాజీ మంత్రి రాజగోపాల్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాయచోటి టిడిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి టిడిపి నాయకులుకు, కార్యకర్తలకు సూచించారు. సోమవారం స్థానిక కళాశాలలో మండల స్థాయి టిడిపి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తండ్రి దివంగత మంత్రి రాజగోపాల్ రెడ్డి జన్మదినము ఈ నెల 20న కావడంతో ఆ రోజున విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మా తండ్రి అత్యంత ఆప్తులు మిత్రులు స్నేహితులు శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి, మండల టిడిపి అద్యక్షులు రవీంద్రబాబు, రాయచోటి టిడిపి అద్యక్షులు వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి వెంకటశివారెడ్డి, మాజీ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ సత్యరెడ్డి, సర్పంచ్ పార్ధసారధిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు మహమ్మద్ రియాజ్, చినపరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, భద్రప్ప, టిడిపి నాయకులు డాక్టర్ రామచంద్రారెడ్డి, ఉదయ్‌కుమార్, అనిల్ కుమార్‌రెడ్డి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వరల్డ్ ఫుడ్ డే సంబరాలు

**వేంపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త :**



వేంపల్లెలోని లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్‌లో సోమవారం వరల్డ్ ఫుడ్‌డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ముబీనా ఆధ్వర్యంలో విద్యార్థులు ఫుడ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ లక్ష్మిగాయత్రి హాజరై విద్యార్థులు తయారు చేసిన ఆహార పదార్థాలను రుచి చూశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారంపై అవగాహన కలుగుతుందని తెలిపారు. వృథా అవుతున్న ఆహారం విలువ తెలుసుకుని అధిగమించడమే ప్రపంచ ఆహార దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, వైస్ ఎంపీపీ బాబాషరీఫ్, డాక్టర్ తాజుద్దీన్, డాక్టర్ అన్వర్ ఉల్ హక్, డాక్టర్ స్వాతిసాయి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వికేంద్రీకరణపై వైసిపి భారీ ర్యాలీ

**రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 17 ప్రభాతవార్త**




రైల్వేకోడూరు పట్టణంలోని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు వికేంద్రీకరణ ప్రాజెక్టులో 3 రాజధానులు కావాలని భారీఎత్తున ప్రజలు, వైసిపి నాయకులు నిరసన ర్యాలీని నిర్వహించారు. రైల్వేకోడూరు పట్టణంలో 3 రాజధానులపై భారీఎత్తున ర్యాలీ నిర్వహణను వైసిపి నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 3 ప్రాంతాలను సమపాలనలో సాగించాలని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని ప్రాంతాలను సమపాలనలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు ఓబులవారిపల్లె జడ్పిటిసి సాయికిషోర్‌రెడ్డి, రమేష్, నాగేంద్ర, కొప్పల శంకరయ్య, మారెళ్ల రాజేశ్వరి, సర్పంచ్‌లు హరిక్రిష్ణారెడ్డి, గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, రామక్రిష్ణ, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్, అన్వర్‌బాషా, కరిముల్లా, రవూఫ్, జైఆంధ్రకుమార్ పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి గ్రామ పంచాయతీలు కీలకం

**నందలూరు, అక్టోబరు 17 ప్రభాతవార్త**



నందలూరు మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులతో సోమవారం మండల డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశం లో ఎంపిడిఒ సౌభాగ్యమ్మ మాట్లాడుతూ పంచాయతి కార్యదర్శులు విధుల్లో ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని ఆమె కోరారు. అనంతరం మేడా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి పథకం గ్రామ సచివాలయం నుండి ప్రజలకు అందేవిధంగా చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దేశ్యమని ప్రస్తుతం రాష్ట్రం లోని అన్ని జిల్లాలు, మండలాల్లో సచివాలయ వ్యవస్థ అనేది చాలా ముఖ్యమైన దని, ప్రభుత్వం నుంచి వస్తున్న పథకాలు నేరుగా ప్రజల్లోకి వెళ్లేవిధంగా సచివాలయ వ్యవస్థను నిర్మించారన్నారు. ఇందులో అన్నిశాఖలకు సంబంధించిన వారిని ఏర్పాటు చేసి ప్రజలకు త్వరగా సేవలందించేవిధంగా చేయాలన్న ముఖ్యఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారన్నారు. సచివాలయ కార్యదర్శులు ఆయా శాఖలవారితో సత్సంబంధాలను ఏర్పాటు చేసుకొని నవరతాల్లో అర్హులైన ప్రతిఒక్కరికి పథకాలు చేరేవిధంగా చూడాలన్నారు.గృహనిర్మాణానికి సంబంధించి జగనన్న కాలనిల్లో మన మండలం చాలా వెనుకబడి ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి అర్హులైనవారికి ఇంటిస్థలాలు కేటాయించి వారు గృహాలు నిర్మించుకొనేందుకు సచివాలయ ఇంజనీర్‌లకు సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన బాధ్యత కార్యదర్శులపై ఉందని, వీటిని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి ఇఒపిఆర్డి ప్రసాద్, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి అమీర్, బిసి నాయకులు తుమ్మల శ్రీధర్‌గౌడ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర మరువని చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు

**మున్సిపల్ వైస్ ఛైర్మన్ మర్రి రవి**

**రాజంపేట అర్బన్, అక్టోబరు 17 ప్రభాతవార్త**



భారతదేశ చరిత్ర మరువని చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు అని రాజంపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ మర్రి రవి పేర్కొన్నారు. సోమవారం శ్రీకృష్ణదేవరాయ వర్ధంతిని పురస్కరించుకొని పాత బస్టాండులో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి కాపు సంక్షేమ సంఘం నేతలు పాలాభిషేకం చేశారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మర్రి రవిమాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్యానికి తిరుగులేని రాజుగా, విజేతగా నాటి రాజులకు ఆదర్శంగా నిలిచారన్నారు. రైతులపక్షపాతిగా చెరువులు, నీటి వనరులు ఏర్పాటు చేసిన ఘనత ఆయనదేనన్నారు.కార్యక్రమంలో బలిజ సంక్షేమ సంఘం నేతలు గీతాంజలి ఎస్‌వి రమణ, టైల్స్ నరసింహా, మాజీ సర్పంచ్ ఎంఎల్ నారాయణ, కిషోర్, బీమినేని రమేష్, చంద్రమౌళి, సుబ్బరాయుడు, చింతల శివ, గిరి, జ్యోతి కృష్ణ, శేఖర్, మన్నూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## షేక్ ఉమైర్ ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబు**



**కడప, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**

ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లా బకాష్ తనయుడు, ఉపముఖ్యమంత్రి అంజద్ భాషా అల్లుడు షేక్ ఉమైర్ జన్మదిన వేడుకలు సోమవారం ఎన్ఆర్ఐ గ్రూప్ ఆధ్వర్యంలో నగరంలోని నూర్జహాన్ కళ్యాణ్ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి అంజద్ భాష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ప్రజలుకు మేలు జరిగే కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. కడప నగర మేయర్ కే సురేష్ బాబు మాట్లాడుతూ షేక్ ఉమైర్ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఏపీఎస్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష అల్లుడు షేక్ ఉమైర్ పుట్టినరోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, అలాగే క్రీడారంగంలో బాగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హరుణ్ గ్రూప్ ఆఫ్ అధినేత వైసిపి యువ నాయకులు అహ్మద్, బాషా, డాక్టర్ సోహెల్ అహ్మద్ కార్పొరేటర్ సూర్యనారాయణ, ఫయాజ్, బాబు, గయాజ్, ఆన్సర్, ఉస్మాన్ భాష, షఫీ, రఫీ, అక్బర్, షంషీర్, చాక్లెట్ గౌస్, అక్బర్ బాషా, లక్ష్మయ్య, రామకృష్ణారెడ్డి, బాల స్వామి రెడ్డి, త్యాగరాజ్, బాలస్వామి రెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృషి పట్టుదల ఉంటే సాధించలేనిదే ఏదీ లేదు

**రాయచోటి.అక్టోబర్ 17 ప్రభాతవార్త**



విద్యాభ్యాసం పై విద్యార్థిని విద్యార్థులకు కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంటగాన్ స్పేస్ సంస్థకు ఎంపికయిన శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్ విభాగం, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న నలుగురు విద్యార్థులు పెంటగాన్ స్పేస్ సంస్థ బెంగళూరు ప్రతినిధులు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారని శ్రీ సాయి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి తెలిపారు. ఎంపిక ప్రక్రియలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుంచి కే.అర్చన, పి.కసీఫా కణం, కె.మిస్బాఖాన్, మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుంచి ఎస్.ఫిర్దోస్ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలకు ఎంపికయ్యారని వివరించారు. ఎంపికయిన వారికి 3 లక్షల వార్షిక వేతనం అందుతుందని తెలియజేశారు. ఎంపికయిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి కొత్తపల్లి ఇంతియాజ్ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

## మూడు రాజధానులతోనే అభివృద్ధి సాధ్యం

**– పులివెందులలో ర్యాలీ చేసిన వైకాపా శ్రేణులు**

**పులివెందుల రూరల్, అక్టోబరు 17, ప్రభాతవార్త :**



మూడు రాజధానుల ఏర్పాటు తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని, ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించి మద్దతు తెలపాలని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ అన్నారు. పులివెందులలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పరిపాలన వికేంద్రీకరణకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ప్రజాప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు వైకాపా నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. పూలంగళ్ల కూడలి నుండి ఆర్టీసీ బస్టాండు వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే విశాఖ పరిపాలన రాజధాని, న్యాయ రాజధానిగా కర్నూలును తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలకు సంఘటితంగా మద్దతు ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లేనిపక్షంలో రానున్న కాలంలో మరిన్ని ఆర్థిక అసమానతలు పొందే అవకాశాలు ఉన్నాయని, వాటిని ముందే గ్రహించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి అత్యుత్తమ చర్యలు తీసుకోవడం మంచి పరిణామం అన్నారు. కార్యక్రమంలో తొండూరు మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు మధుసూధన్‌రెడ్డి, సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధర్‌రెడ్డి విద్యార్థి విభాగం నాయకుడు పోరెడ్డి జశ్వంత్‌రెడ్డి, కౌన్సిలర్లు కోడిరమణ, లక్ష్మిభార్గవి, లక్ష్మిప్రసన్న, కిషోర్, డేనియల్, పురుషోత్తం, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, అంకాలమ్మ ఆలయ దేవస్థాన ఛైర్మన్ ప్రసాద్, మిలటరీ ప్రసాద్, సిద్దయ్య, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు వెనుకబాటుకు ఆనవాళ్లు

**తహశిల్దారు మురళీకృష్ణ**

**చిట్వేలి, అక్టోబరు 17 ప్రభాతవార్త**



బాల్య వివాహాలను నిర్వహించడం వెనుకబాటుతనానికి నిదర్శనమని మండల రెవెన్యూ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ నాగరికతను సంతరించుకుంటున్న ఈ రోజుల్లో అనాగరికతకు ఆనవాళ్లైన బాల్య వివాహాలను చేయడం వెనుకబాటుతనానికి నిదర్శనమని ఇది చట్టరీత్యా నేరమని వారు అన్నారు. మండల స్థాయిలో బాల్య వివామాలు నివారించి వాటి అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు మండల స్థాయి కమిటిని సోమవారం రెవెన్యూ కార్యాలయంలో ఎన్నుకున్నారు. ఇందులో ఛైర్మన్‌గా తహశిల్దారు మురళీకృష్ణ, సభ్యులుగా ఎంపిడిఒ మోహన్, ఎంఇఒ మహేశ్వరరావు, ఎస్ఐ సుభాష్‌చంద్రబోస్, జడ్పిటిసి చెవ్వు పుష్పలత, కన్వీనర్‌గా ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు నిర్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రత్యేక సభ్యులుగా డాక్టర్ శివప్రసాద్‌గౌడ్, ఎన్‌జిఒగా ఇంతియాజ్, లక్ష్మీదేవి, సువర్ణ, భవితలను ఎంపిక చేశారు.

## శ్రీసద్గురు పుల్లయ్య స్వామి 73వ ఆరాధన ఆహ్వానం

**పెండ్లిమర్రి, అక్టోబరు 17, ప్రభాతవార్త:**

శ్రీ సద్గురు పుల్లయ్య స్వామి 73వ ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బోరెడ్డి సంతతి, కర్నాటి ఎర్రెడ్డి సంతతి వారు తెలిపారు. పెండ్లిమర్రిలో ఈనెల 21వ తేదీ ఉదయం పూజా కార్యక్రమాలతో ప్రారంభం అవుతాయన్నారు. 21న ఉదయం 11.30 గంటల నుంచి 22 వరకు అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నదాతలు కీ.శే.చీపాటి చిన్నక్క జ్ఞాపకార్థం వారి భర్త చీపాటి పెద్దిరెడ్డి, వారి కుమారులు, కోడల్లు, కుమార్తెలు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఏటా అక్టోబరు 21 నుంచి శుక్ర,ఆరాధన కార్యక్రమంలో జరుగుతాయని భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి జయప్రదం చేసి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.